# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 29 డిసెంబర్ 2023 | 16 పేజీలు




## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి




16లో...

# కురుస్తున్న పొగ మంచు



2 లో..

పెరిగిన చలి తీవ్రతకు వణుకుతున్న వృద్ధులు, చిన్నారులు

వాతావరణ మార్పులతో అనారోగ్యం పాలు

చలి, పొగ మంచు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చలి తీవ్రత, పొగమంచు ఎక్కువగా ఉండడంతో చిన్నారులు,వృద్ధులు మంచానికే పరిమితం కాగా ఉదయం, రాత్రి వేళల్లో రోడ్డుపై జనాలు కనిపించక రోడ్లు వెలవెలబోతున్నాయి.గతంలో కంటే ఈ సంవత్సరం గత 20 రోజుల నుంచి చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పాటు పొగమంచు కురువడంతో ఉదయం వేళలో మబ్బుగా ఉంటూ రోడ్లు కనిపించకుండా ఉండడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

16లో...

సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా

# ఎఐటియుసి



పది సంవత్సరాల తరువాత ఎర్ర జెండాకు అవకాశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఒక దశాబ్ద కాలం తరువాత సింగరేణిలో కార్మికులు ఎర్ర జెండాను ఎన్నుకున్నారు. 2007 ఎన్నికలలో గెలుపొందిన ఎఐటియుసి ఆ తరువాత జరిగిన రెండు పర్యాయాలు వరుసగా టిబిజికెఎస్ విజయం సాధించింది. ఆ తరువాత 2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో తిరిగి ఎఐటియుసి మంచి మెజారిటీతో ఓవర్ ఆల్ సింగరేణి గుర్తింపు యూనియన్‌గా ఎన్నికయ్యింది.

2లో...



ఏకగ్రీవ గ్రామ పంచాయతీల ఎదురుచూపులు

ముగియనున్న పంచాయతీ పాలకవర్గం గడువు

గ్రామాల్లో కుంటుపడ్డ అభివృద్ధి

ఆందోళన వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు

# ఐదేళ్లుగా నజరానకు నిరీక్షణ

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నజరానను ప్రకటించింది. నజరానతో వచ్చిన డబ్బులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసుకోవచ్చనే ఆలోచనతో ప్రజలు ఏకగ్రీవానికి మొగ్గుచూపారు. మరో పదిహేను రోజుల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియనున్నప్పటికి, ప్రభుత్వం ప్రకటించిన నజరాన ఊసేలేదు.

జమ్మికుంట మున్సిపాలిటీలో..

# చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం..?

- మంతనాలు పూర్తి.. 24 మంది కౌన్సిలర్ల సంతకాల సేకరణ
- కలెక్టర్ ఎదుట హాజరుకు నేడో.. రేపో



2 లో..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజ్యంలో రాజ్యాధికారం మారింది.. నిన్న మొన్నటి వరకు కిందిస్థాయిలో సామంతరాజులుగా ఉన్న జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలలో ముసలం మొదలైంది.

# కురుస్తున్న పొగ మంచు

మొదటి పేజీ తరువాయి..



అంతే కాకుండా గతంలో ఏ సంవత్సరం కూడా ఇంత చలిగాని పొగమంచు కానీ ఎప్పుడు చూడలేదని పలువురు పేర్కొంటున్నారు. ఉదయం, రాత్రి తీవ్రంగా చలి ఉండడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్రంగా వణుకుతూ మంచాలకే పరిమితమవుతున్నారు. ఉదయం వేళలో చిన్నారులు పాఠశాలలకు వెళ్లడామంటే తీవ్రంగా చలి ఉండడంతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపించలేకపోతున్నారు. వృద్ధులు మాత్రం సాయంత్రం 6 గంటలకే మంచాలకు పరిమితమై ఉదయం సూర్యోదయం తర్వాత 8 గంటల వరకు మంచాలకే పరిమితం అవుతున్నారు. వ్యవసాయానికి ఉద్యోగాలకు వెళ్లే అనేకమంది ఉన్ని దుస్తులు వేసుకొని ఉద్యోగాలను వ్యవసాయ పనులకు వెళ్తుతున్నారు. అంతే కాకుండా ఈ చలిపొగ మంచుతో వాతావరణంలో మార్పులు రావడంతో అనేకమందికి జలుబు జ్వరాలు రావడంతో ఆసుపత్రులతో చికిత్సలు చేయించుకుంటున్నారు.

**చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ..** గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం అవసరం. ఈ సీజన్లో అమ్ముతున్నారని ఏవేవో క్రీములు ముఖంపై, శరీరంపై రాసుకుంటే మొదటికే ప్రమాదం వస్తుంది. చర్మతత్వాన్ని బట్టి క్రీమ్‌ను ఎంచుకోవాలి. సాధ్యమైనంత వరకు చలిలో చర్మాన్ని ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవాలి. దుమ్ము, ధూళికి దూరంగా ఉండాలి. పొడర్ల జోలికి వెళ్లకుండా ఉండడం మేలు. చలికాలం పొడవునా వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి వేసవిలోనూ నీరు పదే పదే తాగాలనిపించదు. దీంతో చర్మం మరింతగా పొడిబారి పోవడము తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో నీరు తాగుతుండాలి. దీనికి అదనంగా వ్యాయామం ఉండాలి. రోజుకు కనీసం అరగంట వ్యాయామం చేస్తే రక్తప్రసరణ ప్రక్రియ చక్కగా సాగుతుంది. కండరాలు ఉత్తేజితం అవుతాయి. గులాబీనీరు, తేనె సమానంగా తీసుకొని బాగా కలిపి ముఖం, మెడకు రాసుకోవాలి. పది నిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. తేనె చర్మానికి తేమనందిస్తుంది. పొడి చర్మతత్వం ఉన్నవారు ఈ చిట్కాను రోజు ప్రయత్నిస్తే చర్మం తాజాగా ఆరోగ్యంగా కనిపిస్తుంది. పెదవులు పొడిబారి, పగిలినట్లు అవుతుంటే. తేనెలో కాస్త గ్లిజరిన్ కలిపి రాసుకోవాలి. ఇలా రోజులో రెండు మూడుసార్లు చేస్తుంటే పగుళ్ల సమస్య తగ్గి, పెదవులు తాజాగా కనిపిస్తాయి. చర్మం పొడిబారినప్పుడు పాదాలు కూడా పగలడం కొందరిలో కనిపిస్తుంది. ఇలాంటి వారు టేబుల్ స్పూను ఆలివ్ నూనెకు, అరచెంచా నిమ్మరసాన్ని కలిపి రాత్రిళ్లు పాదాలకు రాసుకొని, సాక్సులు వేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే ఆ సమస్యలు తగ్గుతాయి. స్నానానికి ముందు కొబ్బరి లేదా ఆలివ్ నూనెను ఒంటికి పట్టించి గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారదు. చెంచా సెనగపిండికి చిటికెడు పసుపు, అరచెంచా పాలు లేదా పెరుగు కలిపి ముఖం, మెడకు రాసుకొని, బాగా మర్దన చేయాలి. ఆ తరువాత స్నానంచేస్తే ముఖానికి తేమ అందుతుంది. సాధారణంగా చలికాలం సూర్యకాంతి ప్రభావం తక్కువగా ఉంటుంది. అందుకే ఈ కాలంలోనే చర్మం దెబ్బతినే అవకాశాలు ఎక్కువ. అందుకని సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షించే క్రీమ్‌లను వినియోగిస్తే మేలు. అలాగే, స్నానం చేయడానికి 10 నిమిషాలు ముందు కొబ్బరినూనెను శరీరమంతా రాసుకుంటే చాలా మంచిది. చలి కదా అని మరీ వేడినీళ్లతో స్నానం చేయకూడదు. చర్మంపై ఉండే నూనెలను వేడి మరింతగా ఆవిరి చేస్తుంది. స్నానానికి గోరువెచ్చని నీటిని వాడితే చాలా మంచిది. చర్మాన్ని పొడిబార్చే క్లెన్సర్లు, స్క్రబ్‌లు ఈ కాలం ఉపయోగించకూడదు. చలికాలం ఎండ ఒంటికి అంత మంచిది కాదు. బయటికి వచ్చేటప్పుడు సన్‌స్క్రీన్‌లోషన్ తప్పక రాసుకోవాలి. నీళ్లు ఎక్కువగా తాగాలి. పచ్చికూరలు పళ్లు అధికంగా తినాలి. ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు చర్మారోగ్యాన్ని సంరక్షిస్తాయి. అవి పుష్కలంగా లభ్యమయ్యే పాలు, చేపలు, వాల్‌నట్స్, సోయా, అవిసె గింజలు ఆహారంలో భాగం చేసుకోవాలి. పెరుగులో నాలుగైదు చుక్కల నిమ్మరసం వేసి ముఖానికి రాయాలి. ఈ మిశ్రమం మంచి బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. శెనగపిండి, పాలు కలిపి పేస్టులా చేసి రాయండి. పావుగంట తర్వాత కడిగేస్తే చర్మం నరికొత్త కాంతులీనుతుంది. రెండు నిమ్మచెక్కలను తీసుకొని ముఖంపైనా మెడపైనా రుద్ది ఇరవై నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తేటగా ఉంటుంది. మార్కెట్‌లో రకరకాల సబ్బులు క్రీములు దొరుకుతాయి. కానీ వాటికన్నా చర్మాన్ని, శుభ్రపరిచే సహజగుణాలు కలిగిన పసుపు, శనగపిండి, తేనె వంటివి వాడడం వల్ల మరిన్ని లాభాలు ఉన్నాయంటున్నారు వీన్ నడిమింటి సౌందర్య నిపుణులు. అరకప్పు పాలల్లో అరకప్పు శనగపిండి, చెంచాడు పసుపు కలపండి. తయారైన మిశ్రమాన్ని ముఖానికి మెడకు పట్టించండి. ఐదు నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో కడిగేయండి. జిడ్డు చర్మం గలవారికి ఈ ప్యాక్ బాగా పనిచేస్తుంది. ఒక కప్పు పెరుగులో టేబుల్ స్పూన్ తేనె కలపండి. బాగా కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి ఐదు నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో కడిగెయ్యండి. పొడిచర్మం గలవారికి ఈ చిట్కా బాగా పనిచేస్తుంది. అరకప్పు గోరువెచ్చటి నీళ్లలో ఒక టేబుల్ స్పూన్ తేనె వేయండి. మందుల షాపులో దొరికే ఎ, ఇ విటమిన్ టాబ్లెట్లను ఒక్కొక్కటి తీసుకొని వాటి పొడిని తేనె, నీళ్ల మిశ్రమంలోవేసి బాగా కలపండి. తరచుగా ఈ చిట్కాను పాటిస్తే ముఖంపై ఉండే మచ్చలు క్రమంగా తొలగిపోతాయి.

# సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా ఎఐటియుసి

మొదటి పేజీ తరువాయి..



రెండు రోజుల క్రితం జరిగిన ఎన్నికలలో ఎఐటియుసి గుర్తింపు యూనియన హోదాతోపాటు అయిదు డివిజన్లలో ప్రాతినిధ్య యూనియన్‌గా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో ఐఎన్‌టియుసి కొత్తగూడెం, మణుగూర్, ఇల్లందు, భూపాలపల్లి, ఆర్జీ 3, కార్పొరేట్ డివిజన్లలో గెలుపొంది సమీప యూనియన్ కన్నా ఒక డివిజన్ ఎక్కువనే గెలుపొందింది. అదేవిధంగా ఎఐటియుసి ఆర్జీ 1, 2, మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, డివిజన్లలో గెలుపొంది 16,177 ఓట్లు సాధించి, 1999 ఓట్ల ఆధిక్యత సాధించింది. అయితే మూడవ స్థానంలో సిఐటియు 3710 ఓట్లు సాధించింది. 1298 ఓట్లతో టిబిజికెఎస్ నాల్గవ స్థానంలో నిలిచింది. ఇక అయిదవ స్థానంలో 947 ఓట్లు సాధించి, హెచ్ఎంఎస్ నిలువగా, ఆరవ స్థానంలో 917 ఓట్లతో బిఎంఎస్ నిలిచింది. అయితే మొత్తం ఓట్ల సంఖ్య 39,773 కాగా, ఇందులో 37451 ఓట్లు పోలయ్యాయి. అయితే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయినందు వల్ల టిబిజికెఎస్ ఎన్నికలలో పోటీలో ఉండలేదు. టిబిజికెఎస్ పోటీలో ఉంటే ఫలితాల ప్రభావం మరో రకంగా ఉండేదని కార్మికులు, పరిశీలకులు భావిస్తున్నారు.

# రేకొండలో గ్రామీణ పశు వైద్య కేంద్రం పడకేసింది

## పర్యవేక్షణ లేక అందుబాటులో లేని పశు వైద్యాధికారి




**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని పశు సంవర్ధక శాఖ గ్రామీణ పశు వైద్య కేంద్రం వైద్యాధికారి అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నామంటూ ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు పనిదినాలలో వైద్యాధికారి అందుబాటులో ఉండి పశువుల ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు, సలహాలతో బాటు అవసరమైన చికిత్స అందించాల్సిన ప్రభుత్వ వైద్యాధికారి రెగ్యులర్‌గా విధులకు ఎగనామం పెడుతూ వైద్యకేంద్రం ఎప్పుడు తాళం వేసి ఉంటుందని అంటున్నారు. స్వంత భవనం లేకపోగా కనీసం పశువైద్య కేంద్రం అని తెలిపే బోర్డు కూడా లేకపోవడం, వైద్యాధికారి గైర్హాజర్ అవడం గమనార్హం. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ఈ పరిస్థితిని జిల్లా ఉన్నత పశువైద్యాధికారులు పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పశువుల వైద్యం కోసం లక్షలాది రూపాయలను వెచ్చిస్తున్న ప్రభుత్వ ధనాన్ని యథేచ్ఛగా వృధా చేస్తున్నారనటానికి ఇదే ఉదాహరణగా చెప్పుకోవచ్చని గ్రామస్థులు అంటున్నారు.



# జమ్మికుంట మున్సిపాలిటీలో.. చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం..?

మొదటి పేజీ తరువాయి..



అందులో మొదటగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో గత 15రోజులుగా చాపకింద నీరులాగా, మున్సిపాలిటీలో మొదలైన ముసలం.. చైర్మన్‌గిరికి ఎసరుపెట్టిన 23వ వార్డు కౌన్సిలర్.. బుధవారం నుండి గురువారం ఉదయం వరకు శరవేగంగా చక్రాలు తిప్పారు. మంతనాలు పూర్తయిపోయాయి. 24మంది కౌన్సిలర్లు, ప్రస్తుతం ఉన్న మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావుపై అవిశ్వాస తీర్మానానికి సంతకాలు పెట్టారు. జమ్మికుంటలో ఒక్కసారిగా ఈ సంఘటన రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు లేపాయి. సంతకాలు పెట్టిన కౌన్సిలర్లను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎదుట అవిశ్వాస తీర్మాణ పత్రంతో పాటు, సభ్యులు హాజరుకావల్సి ఉంటుంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం కావడంతో జిల్లా కలెక్టర్‌తో పాటు అధికార యంత్రాంగం, పూర్తిగా పనుల్లో నిమగ్నమైపోయారు. కలెక్టర్ శుక్రవారం గానీ, సోమవారం గానీ, కరీంనగర్‌లో అందుబాటులో ఉండడం చూసి, సంతకాలు పెట్టిన 24మంది కౌన్సిలర్లను కరీంనగర్ కలెక్టర్ ఎదుట హాజరుపర్చడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత 2014లో జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలలో ప్రజలకు పరిపాలన సౌలభ్యం, పాలకవర్గ సభ్యులకు గౌరవం.. అందుబాటులో లేనిపక్షంలో అభివృద్ధి జరగని పక్షంలో పలు కారణాల వల్ల ఎన్నిక జరిగిన మూడు సంవత్సరాల అనంతరం అవిశ్వాసం పెట్టే చట్టపరమైన నిబంధనలు ఉన్నాయి. ఆ నిబంధనలను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల నుండి ఒక సంవత్సరం పెంచి, నాలుగు సంవత్సరాలు గడిచిన తర్వాత అవిశ్వాసం పెట్టే నిబంధనలను మార్పులు చేసినట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఆ నిబంధనలకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చట్టభద్రత కల్పించిందా...? లేక, నోటిమాటగానే ఆనాడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రకటనలు చేసిందా...? తెలియక రాజకీయవర్గాలు డోలాయామనంలో ఊగిసలాడుతున్నారు. మూడు సంవత్సరాల కాల పరిమితే ఎన్నికల నిబంధనల చట్టం అమలులో ఉంటే.. అవిశ్వాసానికి సంబంధించిన పత్రాలను కలెక్టర్ స్వీకరిస్తారు. లేక గత ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నిబంధన అమలులో ఉంటే 2024 ఫిబ్రవరిలో నాలుగు సంవత్సరాల గడువు పూర్తవుతుంది. ఈ విషయాన్ని రాష్ట్ర సాధారణ ప్రజా పరిపాలన మున్సిపాలిటీ చట్ట నిబంధనల ప్రకారంగా జిల్లా ఉన్నతాధికారులు అవిశ్వాసానికి చర్యలు తీసుకోవల్సి ఉంటుంది. దీనిపై రాజకీయ వర్గాలలో ఇంకా మూడు సంవత్సరాలా..? లేక నాలుగు సంవత్సరాలా..? అన్న ఊగిసలాటలో ఉండిపోయారు. ఇది ఇలా ఉండగా, జమ్మికుంట మున్సిపాలిటీలో గత సంవత్సర కాలం నుండే.. 29మంది కౌన్సిలర్లలో కొందరు అధికారం కోసం, పలుమార్లు రాజకీయంగా పావులు కదిపినప్పటికి నవంబర్ 30వ తేది వరకు అధికారంలో కేసిఆర్ ప్రభుత్వం ఉండడంతో వారి ఆలోచనలకు ఎప్పటికప్పుడు బ్రేకులు పడ్డాయి. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోవడంతో రాజకీయంగా కరీంనగర్ జిల్లాతో పాటు రానున్న రోజుల్లో అనేక జిల్లాల పరిధిలో అవిశ్వాసాల పరంపర కొనసాగే ప్రమాదం పొంచి ఉంది. గత 15రోజులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు కూతురు వివాహ కార్యక్రమాలలో తలమునికలు అయి ఉండగా, అదునుచూసిన మున్సిపల్ చైర్మన్ కోరుకునే ముగ్గురు కౌన్సిలర్లు చాపకింద నీరులాగా అవిశ్వాసానికి రంగం సిద్ధం చేసారు. గురువారం ఉదయం చైర్మన్ రాజేశ్వర్‌రావు కూతురు వివాహనికి అధిక సంఖ్యలో కౌన్సిలర్లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, బయటకు వచ్చి అవిశ్వాసంపై సంతకాల పరంపర కొనసాగించారు. దీనితో ఒక్కసారిగా జమ్మికుంట మున్సిపాలిటీలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది.

**వారం రోజుల్లో హుజురాబాద్‌లో..** హుజురాబాద్ మున్సిపాలిటీలో రానున్న వారం రోజుల్లో ఇద్దరు వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ గందె రాధికపై అవిశ్వాస తీర్మాణం పెట్టడానికి రాజకీయంగా లోలోపల పావులు కదుపుతున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. జమ్మికుంటలో జరిగిన రాజకీయ పరివ్యసనాల దృష్ట్యా అక్కడ చైర్మన్ వర్గం సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అప్రమత్తం అవుతారో..? అచేతనంగా చేజార్చుకుంటారో.. ఇంకా కొద్ది రోజులు వేచిచూడాల్సిందే.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషణవేణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా ఆవిష్కరిస్తూ, కేక్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య, టిపిసిసి కార్యదర్శి భూషణవేణి రమేష్ గౌడ్, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మస్రత్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ మాట్లాడారు. భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన, వివరికి పార్టీ కోసం ప్రాణ త్యాగాలకు సిద్ధ పడ్డ వారు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అన్నారు. దేశంలో 49 సంవత్సరాలు పరిపాలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పెద్దపల్లి నియోజక వర్గంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు నాయకత్వంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అందేలా చూస్తూ కాంగ్రెస్ పార్టీ మరింత బలం చేకూర్చేలా ప్రతీ ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు తూముల సుభాష్ రావు, సోని, శ్రీకాంత్, పైడ పద్మ రవి, నెట్టెట్ల స్వరూప కుమార్ యాదవ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బొద్దుపల్లి శ్రీనివాస్, యువజనకాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు వేముల రాజు, నాంసాని శ్రీనివాస్, మసూద్, కాజా, సంజయ్ ఠాకూర్, భాష తదితరులున్నారు.

## రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాం

**- టిజిఎల్‌బికెఎస్ ఐ.కృష్ణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



విప్లవ కార్మిక సంఘాలుగా సింగరేణిలో జరిగిన ఎన్నికలు మమ్మల్ని కృంగతీయలేవని, మరింత రెట్టింపు ఉత్సాహంతో ఈ సింగరేణి కార్మిక వర్గం కోసం రాజీలేని పోరాటాలను నడుపుతామంటూ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ స్పష్టం చేశారు. కాలనీలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ దఫా సింగరేణి ఎన్నికల్లో గురి ఒప్పు, ప్రాతినిధ్య సంఘాలుగా ఎన్నికైన సంఘాలకు ఆయన విప్లవ అభినందనలు తెలియజేశారు. సింగరేణి కార్మికులకు వరాల జల్లులు కురిపించి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా అధికారంలోకి వచ్చిన సంఘాలు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి పని చేయాలని అన్నారు. కార్మిక వర్గం మన్ననలు పొందే విధంగా వారి పరిపాలన కొనసాగాలని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలతో వారి నడవడిక ఉంటే కార్మిక క్షేత్రంలో ఎండగడతామని వారు సూచించారు. అలాగే విప్లవ కార్మిక సంఘాలను ఆదరించి, ఓట్లు వేసిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లేష్, రాష్ట్ర నాయకులు ఈ.నరేష్, డి.బ్రహ్మానందం, బి.అశోక్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని ఈసాల తక్కళ్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పతాకాన్ని ఆవిష్కరించి, కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి పేదల పక్షాన పోరాడే పార్టీ అని, ఇందిరమ్మ రాజ్యం ద్వారానే ప్రజలకు మేలు జరిగిందని ఆయన అన్నారు. 139 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ భారత దేశ సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు ఎంతో దోహదం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర నాయకులు ఈ దేశం కోసం బలమైన సందర్భాలున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులుగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయాలని, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే విధంగా అందరూ పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణితోపాటు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు అందరూ హాజరయ్యారు.

## ఎఐటియుసి విజయోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గుర్తింపు సంఘంగా గెలిచిన ఎఐటియుసి విజయోత్సవ వేడుకలను నిర్వహించింది. ఆర్జీ 2 జిఎం కార్యాలయం నుంచి ఎఐటియుసి కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ మాట్లాడుతూ ఆర్జీ 2లో ఎఐటియుసి విజయం ఇది కార్మికుల విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, షంషాన్, ఎస్.సాంబశివ రావు, బుర్ర తిరుపతి, వెంకటేశ్వర్లు, మామిడి మహేందర్, బొట్ల సంప్, ఆవుల రవి కుమార్, ఎక్తి రాజయ్య, బొంత రాజు సాగర్, కోంద్ర సత్యనారాయణ, బొత్స భూమయ్య, కనకయ్య, నారాయణ, క్రిష్ణ, రామయ్య, రాంకుమార్, కుమారా సాగర్, బాపు, వెంకటేష్, గట్టమ్మ, రమేష్, కిషోర్, విజయ్, అంజి, కిషన్, మోహన్, అరవింద్, సమ్మయ్య, మోగూర్ అశోక్, అనిల్ తదితరులున్నారు.

## టిఎంఆర్‌జెసి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం మహిళా సాధికార కేంద్రం టిఎంఆర్‌జెసి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహిళా సాధికార కేంద్రం నుంచి జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, స్వప్న హాజరై మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో ముఖ్య ఉద్దేశ్యం, బాలికలకు పౌష్టికాహారం అవసరం, బాల్య వివాహాలు, హెల్ప్‌లైన్ నెంబర్ 181, 100, 1098, 14567, 1930, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006, పోక్సో సేఫ్ అండ్ అన్‌సేఫ్ టచ్, సఖి సేవలు, పిల్లల సమయ స్ఫూర్తితో స్వయం సంరక్షణ విద్య నేర్చుకోవడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.సుజాత, జెఎల్ పుష్పలత, వనజ, ఫరిన్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు



## పొలంలో పడి వ్యక్తి దుర్మరణం

**-కొండాపూర్‌లో విషాదం**

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన రమేష్(35)అనే వ్యక్తి పంట పొలం పడి దుర్మరణం పాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రమేష్ తన బైక్ పై వేరే గ్రామం నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా, ప్రమాదవశాత్తు కొండాపూర్ స్టేజ్ వద్ద పక్కనే ఉన్న పంట పొలంలో పడ్డాడు. దీంతో ఆ సమయంలో అక్కడ ఎవరూ గమనించకపోవడంతో ఊపిరి అడక అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రేణుక, కొడుకు చెర్రీ, కూతురు శరణ్యలు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు.

## టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

**సింగాపూరంలో విషాదం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపూరం గ్రామ శివారులో గురువారం రాత్రి 12.30గంటల ప్రాంతంలో ఇదే గ్రామానికి చెందిన గాడి అనిల్‌రెడ్డి (29) అనే యువకుడు జమ్మికుంట పట్టణంలో ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగ విధులు ముగించుకుని, తమ ద్విచక్ర వాహనంపై వస్తుండగా తుమ్మనపల్లి వద్ద ఎదురుగా అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన టిప్పర్ లారీ బైక్‌ను ఢీకొట్టడంతో అనిల్‌రెడ్డి తీవ్ర గాయాలపాలయ్యాడు. దారిన వెళ్లేవారు 108 వాహనానికి ఫోన్ చేయడంతో హుటాహుటిన అనిల్‌రెడ్డిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అనిల్‌రెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటన అనిల్‌రెడ్డి తండ్రి రవీందర్‌రెడ్డి, కుటుంబీకులు తెలియగా, ఆ రాత్రే ఆసుపత్రి చేరుకున్నారు. తండ్రి రవీందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు హుజురాబాద్ సిఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనిల్‌రెడ్డి మృతితో సింగాపూరం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ఎంపీడీఓ శంకర్**

రుద్రంగి ప్రభాతవార్త :

ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ శంకర్ అన్నారు. గురువారం రుద్రంగి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరుగ్యారంటీలకు గ్రామస్తుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరుగ్యారంటీలకు గ్రామస్తుల నుండి జనవరి 6వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు దరఖాస్తులను పతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి నిర్ణీత సమయంలో గ్రామ ఇంచార్జులకు అందించి రసీదు పొందలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్‌రెడ్డి,తాసీల్దార్ శ్రీలత, ఎస్ఐ రాజేష్, ఎంపీఓ సుధాకర్‌లతో పాటు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జూలపల్లి మండఅల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్ పాల్గొని వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 139 సంవత్సరాలుగా పేదల పక్షాన ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు అండదండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ గొప్పతనం మరవలేనిదని కొనియాడారు. ఈ భారతదేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే మా లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాఅలను ప్రజల వద్దకే పాలన అనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ పార్టీ పథకాలు అందాలని పార్టీ శ్రేణులు సైనికుల వలే పనిచేసి పేద ప్రజలకు అండదండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ధారబోయిన నర్సింగ్ యాదవ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫకీర్ మహ్మద్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొట్ల వెంకటేష్,రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షులు సిరికొండ కొమురయ్య,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,కొమ్మ పోచలు,బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షులు పెసరు స్వామి,కోరేపు సంపత్,అమరగాని లింగయ్య, అమరగాని సాయి,దాడి కుమార్,జనప తిరుపతి,కనకం తిరుపతి,బెజ్జంకి రవి,తదితరలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమం దరఖాస్తు ఫాం ప్రతి ఇంటికి అందిస్తాం

**-మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఉచిత దరఖాస్తు ఫాంను ప్రతి ఇంటికి అందించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. గురువారం పట్టణంలో పలు వార్డులో 1870 ఫాంలను అందజేసి వాటిని స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీల పథకాలకు సంబంధించిన దరఖాస్తు ఫాంలో ప్రతి ఒక్క దరఖాస్తును నమోదు చేసిన పిదప అందజేయాలని అట్టి దరఖాస్తుకు రశీదు ఇవ్వడం జరుగుతుందని, అధికారులు కేంద్రాలకు వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును స్వీకరించాలని కోరారు. కేంద్రాల్లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఒజ్జల బుచ్చిరెడ్డి, యామ రాజయ్య, నాయకులు షాకీర్, ఒజ్జెల శ్రీనివాస్, డిఈలు ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, ఏఈ అరుణ్‌కుమార్, అక్షయ్, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 139వ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చేతి గుర్తు కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్ట్టీ కేంద్రంలో, వివిధ రాష్ట్రాల్లో పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కా ంగ్రెస్ ప్రభుత్వం నూతన సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మల్లుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన 6గ్యారంటీలను అమలు పరిచే విధంగా ప్రభుత్వం పాటు పడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు మారుపాక రాజేశ్వర్, నాయకులు సుతారి అంజయ్య, ఎండి జావిద్, నాగరాజ్,



## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిడిఒ ప్రభు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ ప్రభు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమం బుధవారం నుండి ప్రభుత్వం ప్రారంభించగా మండల కేంద్రంతో పాటు మండలంలోని ఎర్రపూర్ తండా, తిమ్మాపూర్ తండా గ్రామాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ఎంపిడిఒ ప్రభు, తహసీల్దార్ జి.ప్రసాద్, ఎంపిఒ కృపాకర్‌లు గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు హాజరయ్యారు. మండల కేంద్రంలో 32కౌంటర్లతో పాటు రెండు జనరల్ కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా పాలనలో ఇబ్రహీపట్నంలో 1406, ఎర్రపూర్ తండాలో 172, తిమ్మాపూర్ తండాలో 97 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలకు భారీ స్పందన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :




తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలకు లబ్ధిదారుల నుండి భారీ స్పందన లభించింది. గురువారం మండలంలోని అంకంపల్లి,ఆరేపల్లి,ఆశన్నపల్లి, చిన్నరాతుపల్లి,ఇడ్లాపూర్,గంగారం గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి,ఎంపీడీవో రామ్మోహన చారి,తహసీల్దార్ జహీద్‌పాషా,ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచులు ఆకుల చిరంజీవి,దేవేందర్‌రావు,మందరమా వెంకన్న,దాసరి నవలోక,మల్లారెడ్డి,ఎంపీటీసీలు రెవెన్యూ,మండల పరిషత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువారం అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో మండలశాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,నాయకులు ఎండి మునీర్,మాదాసి సతీష్, ఇంద్రసేనారెడ్డి, అల్లం దేవేందర్,పొట్యాల మొండయ్య, శివరామకృష్ణ,రమేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో జోగిన్‌పల్లి గ్రామంలో కోరుట్ల నియోజవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జెండాను అవిష్కరించారు.అలాగే అయాగ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు,కృష్ణారావుల అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి మండలంలోని కల్లూర్ ఎంపీటీసీ చిట్నేని లతరమేష్, మాదాపూర్ మాజీ ఎంపీటీసీ పడాల లచ్చన్న,మాజీ సర్పంచ్ సలీం,మాజీ ఉపసర్పంచ్ జంగ స్వామి పలువురు చేరారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు కొంతం రాజు,తిరుమల గంగాధర్,మాదాపూర్ ఎంపీటీసీ కృష్ణారెడ్డి,మాదాపూర్,కల్లూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మాల్లారెడ్డి,పూల్లూరి వెంకటేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగిన్‌పల్లి,సర్వరాజ్‌పూర్ గ్రామల్లో ప్రజాపాలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి,సర్వరాజ్‌పూర్ గ్రామల్లో ప్రజాపాలనలో లబ్ధిదారుల నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీల అభయహాస్తం దరఖాస్తుల స్వీకరించారు.అర్డీవో రాజేశ్వర్,కోరుట్ల నియోజవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు ప్రజాపాలన వేదికలను పరిశీలించారు.,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అరు గ్యారింటీల దరఖాస్తు ఫామ్‌ల విధాలపై ప్రజలకు అవగాణ కల్పించి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్,వైస్ ఎంపీపీ చీటి స్వరూప,సర్పంచులు దుంపల నర్సురాజనర్సయ్య,దానవేణి సాయమ్మమల్లయ్య,మండల స్పెషల్ శ్రీనివాస్,ఎంపీఓ నీరజ కాంగ్రెష్ నాయలు ఏలేటి మహిపాల్‌రెడ్డి,ఉపసర్పంచ్ బద్దం తిరుపతి, కార్యకర్తలు,నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు నాగేపల్లిలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

రామగిరి-ప్రభాతవార్త



నేడు శుక్రవారం రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు మండలంలోని నాగేపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా 5 గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం,రైతు భరోస,ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి,చేయూత పథకాల కోసం లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతాయని అన్నారు. కాబట్టి నాగేపల్లి గ్రామ ప్రజలు తమయొక్క ఆదార్,రేషన్ కార్డు,గ్యాస్‌కనేక్షన్ జిరాక్స్ మరియు ఒక పాస్ ఫోటో ను గ్రామపంచాయతీ వద్దకు తీసుకవచ్చి దరఖాస్తు చేసుకోగలరని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఆరు గ్యారంటీలను అర్హతకు అనుగుణంగా అమలుచేయాలి
-లబ్దిదారులు అందరూ ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకోవాలి
-సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ
-ధరఖాస్తు చేసుకోలేక పోయినవారు తర్వాత ధరఖాస్తు చేసుకోవచ్చు
-ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి
-ఎమ్మెల్సీ కవిత ఎన్నికల అప్పుడే పర్యటనలు
-కవితకు మైనార్టీ ఓట్లు కావాలి తప్పా వారి హక్కుల గురించి మాట్లాడదు
-పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
-జగిత్యాలలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు
-కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి కేక్‌కట్ చేసి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల డిసిసి అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రాణాలు అర్పించిన ఘనత కాంగ్రెస్ నాయకులదన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ ఖలిస్తాన్ ఉగ్రవాదులను ఏరివేతకు వెనకాడలేదన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత బలిదానాలకు ముగింపు పలుకాలని, సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారు. పదేళ్ల కాలంలో కెసిఆర్ తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను నీరుగార్చారన్నారు. నియంతృత్వ ధోరణితో పాలన సాగించారని అన్నారు. 60 వేల కోట్ల నుండి 6 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో 100 రోజుల్లో అమలు చేసేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. సోనియాగాంధీ జన్మ




దినోత్సవాన్ని పురస్కరించుకొని 48 గంటల్లో మహిళలకు ఆర్థిక సౌలభ్యం కోసం ఆర్టిసి బస్సులో ఉచిత సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కల్పించామన్నారు. గృహజ్యోతి, చేయూత, రైతు భరోసా, మహా లక్ష్మి పథకంల అమలును స్వాగతించాలని కానీ లబ్దిదారుల్లో ఆందోళన కలిగించేలా చిలువలు, పలువలుగా ప్రచారం చేయడం విచారకరమన్నారు. ప్రతి కుటుంబానికి గృహజ్యోతి కింద లబ్ది పొందుతారన్నారు. సిలిండర్, రైతు భరోసా, మహాలక్ష్మి పథకాల కోసం లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన ఇండ్ల నిర్మాణం అమలు చేస్తామని అన్నారు. రేషన్‌కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని అన్నారు. లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు వారాల్లో ఆరు గ్యారంటీలు అమలు చేయటానికి ఆరు శ్రీకారం చుట్టడంతో ప్రతి పక్షాలకు మనసు పడుతలేదన్నారు. గత ప్రభుత్వం ఏళ్ల తరబడి ఫీజు రీ ఇన్బర్స్ మెంట్ పెండింగ్ పెట్టారన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలనే ఆలోచన చేశారా అని నిలదీశారు. ఎన్టీపిసి నుండి 4000 మెగావాట్ల విద్యుత్ పొందే అవకాశం ఉన్నా యాదాద్రిలో ఏర్పాటుచేసి 40 వేల కోట్ల అప్పుల భారం మోపారన్నారు. ప్రధానిమోడీ అంబాని అదానిలకే మాత్రమే ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నారన్నారు. బిజెపి కేవలం ఏటా ఆరు వేలు మాత్రమే ఇస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏక మొత్తంలో రుణం మాఫీ చేసింది. కాంగ్రెస్ పార్టీ మద్దతు ధర ఇవ్వడంతో పాటు అమలుకు కట్టుబడి ఉంది. లౌకిక వాదానికి కట్టుబడిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే నన్నారు. ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తారని ఎంపి అరవింద్ వ్యాఖ్యలపై జీవన్‌రెడ్డి స్పందిస్తూ రాష్ట్రంలో అప్పుల్లో ఉన్న మాట వాస్తవం. ఆరు గ్యారంటీల అమలుకు ఆదాయ మార్గాలు పెంపొందించుకోవాలి. దుబారా తగ్గించాలి. అవినీతిని అరికడుతాం. సచివాలయం ఎందుకు కూలగొట్టారు. కొత్తది ఎందుకు కట్టారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల సంఘంకు గౌరవాధ్యక్షురాలు ఎన్నికల్లో పోటీ చేసే స్థానం కోల్పోయారు. గుర్తింపు కూడా రద్దు అయ్యింది. కవిత అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఆరు గ్యారంటీ అమలు చేసి తీరుతాం. కవిత ఐదేళ్ల కాలంలో చక్కెర ఫ్యాక్టరీ మూసివేసింది. ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ ఆడితేనే హిందు మతంపై గౌరవం వచ్చింది. రామాలయం ఆక్రమణ కాకుండా కాపాడిన. పోచమ్మ గుడి హనుమాన్ గుడి ఎక్కడ కట్టిన నేను ఉన్నా. కవిత ఎక్కడ ఉన్నది. ఎన్నికల్లో ముస్లింలు కావాలి. వారి హక్కుల రక్షణకు మాట్లాదరు కానీ విమర్శించారు. మన మతంతో ప్రేమించడంతోపాటు ఇతర మతాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త :



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వ పక్షాన నెరవేరుస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, తను ముఖ్యమంత్రిని కాదని ప్రజా సేవకుడినని చెప్పడం అనేది ఎంతో ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ప్రజల సమస్యల్ని తీర్చడం కోసమే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రజలందరూ అభయ హస్తం గ్యారంటీల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని, మున్సిపల్ పరిధిలోని వార్డుల వారీగా ధరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ధరఖాస్తులు అందించే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ధరఖాస్తు ఫారాలు సైతం ఉచితంగా అందించడం జరుగుతుందని, ఏ పథకం కోసమైన ఒకటే ధరఖాస్తు ఫారం ఉంటుందని, ఫారంలో తమకు అవసరమైన పథకం గురించి వివరాలు పొందుపరచాలని సూచించారు. ధరఖాస్తు ఫారాలు నింపడం రానివారికి ధరఖాస్తు స్వీకరించే కేంద్రాల్లో సిబ్బంది సహకరిస్తారని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజల అవసరాల గురించి తనకు తెలుసని, గతంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా విధులు నిర్వహించానని, ప్రజల వెంట ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధరఖాస్తుల స్వీకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే అధికారులు అట్టి సమస్యలను పరిష్కరించాలని వారిని ఆదేశించారు .జనవరి 6 వరకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ప్రజలు సద్వినియోగిం చుకోవాలని ఆయన కోరారు. అనంతరం కొందరి మహిళల నుండి లక్ష్మణ్‌కుమార్ స్వయంగా ధరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీనారాయణ, నోడల్ అధికారి రోహిత్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## స్మశాక వాటికలో నీటి సౌకర్యం కల్పించాలని ఎంపిడివోకి వినతిపత్రం

కొడిమ్యాల, ప్రభాతవార్త :
కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామంలో స్మశాన వాటిక రెండు సంవత్సరాల క్రితం స్మశాన వాటికను ప్రారంభించడం జరిగింది. కానీ కానీ నేటి వరకు స్మశాన వాటికలో నీరు, నీటి నిల్వ చేసే ట్యాంక్ ఏర్పాటు చేయకపోవడంతో పాటు అట్లాగే సోలార్ బ్యాటరీలు నల్లాలు ఏర్పాటు చేయకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వెంటనే మరమ్మతులు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని నీటి సౌకర్యం కల్పించాలని స్థానిక మండల ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇచ్చిన వారిలో వార్డు మెంబర్ గరగంటి మల్లేశం, పూడూర్ సింగిల్ విండో డైరెక్టర్ బండ నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

వెల్గటూర్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నూతన గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ప్రజల వద్ద నుంచి ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ధరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐదు గ్యారంటీ పథకాలకు ధరఖాస్తులు ఇచ్చిన లబ్దిదారులను సంబంధిత అధికారులు పరిశీలించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేస్తామని అన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని మీకు ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా మీ వెంట ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ సమస్యలున్నా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో ధరఖాస్తులను పూర్తి క్షుణ్ణంగా పరిశీలించి ధరఖాస్తులు ఇచ్చిన ప్రజలకు రసీదు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 139వ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



139వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ దేశ హిత కోరే పార్టీ అని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించిన ఎంతో మంది త్యాగధనులున్న పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యం

**హైదరాబాద్‌లో జనవరి 4న పార్లమెంట్ నేతలతో సమావేశం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**

మానకొండూర్, ప్రభాతవార్త :
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా బిఆర్ఎస్ కార్యకర్తలు కృషిచేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు నివాసంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జివి,. రామకృ ష్ణారావు, నియోజకవర్గ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జనవరి 4న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ క్యాడర్‌కు పార్లమెంట్ ఎన్నికల దిశానిర్దేశం చేయనున్నారని తెలి పారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి గురించి ఆలోచన చేయొద్దని రాబోచే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వినోద్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో



మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖగౌడ్, తిమ్మాపేర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రావుల రమేష్, మానకొండూర్ సర్పంచ్ పృథ్వీరాజ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, రహమత్‌అలీ, ఒరుగంటి శేఖర్, నిర్మల, పిట్టల మధు, మురళి, రాములు, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, శనివారంపేట, చింతలపల్లి గ్రామాల్లో గురువారం ప్రజాపాలన ధరఖాస్తులు స్వీకరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం తలపెట్టిన ఆరు గ్యారంటీల పథకం అమలు కోసం లబ్దిదారులు పథకాలను సంబంధం చిన అర్జీలు ధరఖాస్తులు చేసుకు న్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించారు. కొడిమ్యాల గ్రామానికి ఆర్డబ్ల్యూఎస్ ఎఈ మణిదీప్, శనివారం పేటకి ఎంపిడీవో పద్మజ, చింతలపల్లికి ఎమ్మార్వో రవికాంత్ ఇంఛార్జీగా వివరించారు. ఆ గ్రామాల్లో మండల అధికారులు పంచాయతీ అధికారులు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు కార్యకర్తలతో కౌంటర్లో ఏర్పాటు చేసి స్వీకరించారు. గురువారం నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన షెడ్యూల్ వివరాలు, 29న పూడూర్, నామపల్లి హిమ్మత్ రావుపేట, 30న నెమలికొండ, తిప్పాయపల్లి, రామ్‌సాగర్, జూన్ 2న రామకృష్ణపూర్, నల్లగొండ, చెప్యాల, 3న కోనాపూర్, డబ్బు తిమ్మయ్యపల్లి, శ్రీరాములపల్లి, 4న కొండాపూర్ దమ్మయ్యపేట, అప్పారావుపేట, 5న గౌరాపూర్ తురుక కాశీ నగర్, సూరంపేట, 6న గంగారాం తండా నరసింహులపల్లి తిరుమలాపూర్, గ్రామాల్లో ప్రజా పాలన నిర్వహించి ఆరు గ్యారంటీలకు సంబంధించిన ఆశావాహుల నుండి ధరఖాస్తు స్వీకరిస్తారు. దీని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, మండల అధి కారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించిన స్పెషల్ అధికారి

ఓదెల, ప్రభాత వార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 6 గ్యారంటీల అమలు పథకాన్ని ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి, అబ్బిడిపల్లి, బాయమ్మపల్లి గ్రామాలలో ప్రజాపాలన, అభయహస్తం 6 గ్యారంటీల అమలు కొరకు గురువారం దరఖాస్తుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం రాగానే 6 గ్యారంటీని ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్క పేదవాడికి మహాలక్ష్మి, గృహజ్యోతి, గృహలక్ష్మి, రైతు భరోసా చేయూత ఇచ్చే 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు, ఉచితంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్స్ అందజేస్తా మని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని, అదే విధంగా అప్లికేషన్లు ప్రారంభించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్స్ అధికారి ఓదెల మండల స్పెషల్ అధికారి జగన్‌మోహన్ రెడ్డి, ఎంపిపి రేణుకాదేవి, తహశీల్దార్ కె. యాకన్న, ఎంపిడివో జి.



సత్తయ్య, సర్పంచులు పిట్టల సరిత, రవి కుమార్, ఒజ్జ కొమలత శ్రీనివాస్, తెలుసూరి కొమురయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతలో మార్పు

**-షటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండల కేంద్రంలో శ్రీ సిద్ధివినాయక యూత్ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలతో సన్మానించి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ.... గ్రామాలలో క్రీడల నిర్వహణతో యువతలో మంచి మార్పు కు నాంది పలుకుతుందని క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, దీనిని యువత అలవర్చుకోవాలని వారన్నారు. ఈ ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య, దామోదర్ రావు, ఎంపిటిపి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, మాజీ ఎంపిటిసి లు బోడకుంట శంకర్, బోడకుంట రాజన్న, కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొం డయ్య, చింతం కుమారస్వామి, తీర్థాల వీరయ్య, నాగ పురి రవి, గడిగొప్పుల సంతోష్, అప్పని కుమార స్వామి, రాముని స్వామి, ఎండి. సర్వర్, మీనుగు సంతోష్, క్యాతం వెంకన్న, గడి గొప్పుల నరేష్, బుద్దే రవి, రాచర్ల రమేష్, ఓదెలు, కొండ్ర లక్ష్మణ్, రాచర్ల ప్రభాకర్, రాచర్ల రాకేష్, తాళ్ళపల్లి సునీల్, మార్క శ్రీకాంత్, అనంశెట్టి కృష్ణ, ఇందుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ 139వ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు తప్పకుండా ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య, ఎంపిటిసి ఉప్పుగల్లు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, జిల్లా నాయకురాలు పద్మ, నాయకులు మాజీ సర్పంచ్ రాజ కొమురయ్య, ఉప సర్పంచ్ వెంగళ శ్రీనివాస్, కాల్వ పాపిరెడ్డి, కొరిమి ఉదయ్ కుమార్, జనగాం రాజయ్య, దుర్గపు తిరుపతి, కోరం రాజు రెడ్డి, కల్లెపల్లి రాజయ్య, బొంగుని శ్రీనివాస్, చల్లూరు రాజ కొమురయ్య, షారూక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని నుస్తూలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. కేకు కోసి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అబివృద్ది సాధ్యమన్నారు.

**రామకృష్ణకాలనీలో**

రామకృష్ణ కాలనీ గ్రామంలో తిమ్మాపూర్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ పోలం మల్లేశ్ యాదవ్ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావర్ల అంజయ్యగౌడ్, కొమ్మెర మల్లారెడ్డి, కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి, బుదరావు శ్రీనివాస్, కొండల్ రావు, విష్ణుతదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

ఓదెల, ప్రభాత వార్త:



ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. ఓదెల మండలంలోని ప్రెస్‌క్లబ్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ఉద్యమకారుల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు మీ యొక్క పేపర్ కటింగ్స్ లేదా ఉద్యమంలో పాల్గొన్న ఫోటోలు, ఎఫ్ఐఆర్ కాపీలు ఫోరంకి జతపరిచి మీ గ్రామాల్లో లేదా పట్టణంలోని వార్డులలో అధికారుల దగ్గరికి అందజేయాలని, గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేసిన ఉద్యమానికి ఫలితం దక్కడం హర్షం వ్యక్తం చేస్తూ, రానున్న రోజుల్లో ఉద్యమకారులకు ప్రభుత్వం నుండి అన్ని విధాల అండగా ఉండేలా చూసుకుంటామని ఒక ప్రకటనలో తెలిపారు.

# పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటాం

- కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సిరిసిల్లలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 28, ప్రభాతవార్త ః



పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటామని వారి అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాద్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆది శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్క రించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడు 72 మందితో ఏర్పడిన జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుం దన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాత్రంత్యం తేవడంలో కీలకపాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని పెర్కోన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని, ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేనివన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక శక్తి గల దేశంగా తీర్చిదిద్దిందని తెలిపారు. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల అకాంక్షను తీర్చిన అది కాంగ్రెస్ పార్టీ వలనే సాద్యం అయిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరే సమయంలో తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను గద్దె దించి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టడం జరిగిందన్నారు. కర్షకులకు, కార్మికులకు, ప్రజలకు మంచి పథకాలు రావలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని దీవెనలు ఇచ్చారని తెలిపారు. కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు బారత్ జోడో యాత్ర విజయవంతం అయిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందన్నారు. ఆరు గ్యారంటీలను అన్నింటిని అమలు చేస్తామని అందులో బాగంగా ఈ రోజు నుంచి ప్రజాపాలన ప్రారంబించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, మ్యాన ప్రసాద్, గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజ్, సామల దేవదాస్, ఎల్లె లక్ష్మినారాయణ, ఆకునూరి బాలరాజ్, గొనె ఎల్లప్ప, మడుపు శ్రీదేవి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామల పావని, జిల్లా మహిళ అద్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, పట్టణ అద్యక్షురాలు వెల్మల స్వరూప, ఎడమల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసూల్ రాజాల పట్ల అధికారులు జాగ్రత్తగా వ్యహరించాలి

- తప్పు చేస్తే ఎవ్వరినీ వదిలేది లేదు
- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక రకాల వసూలు రాజాలు ఉంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ హెచ్చరించారు. గురువారం స్థానిక 29వ డివిజన్‌లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సందర్భోచితంగా వసూలు రాజాలను ప్రస్తావించారు. గతంలో ఈ ప్రాంతంలో పరిపాలన జరిగిన కాలంలో గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు లాంటి ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే ముందు వసూలు రాజాలు అనేక మాయ మాటలతో అమాయక ప్రజలను మోసం చేసి లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని ఆయన గుర్తు చేశారు. అలాంటి వసూలు రాజాలను తాను సహించేది లేదని నిఖచ్చితంగా తేల్చి చెప్పారు. తన హయాంలో ఎలాంటి అవినీతి పనులు జరగకుండా అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు.



ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల విషయంలో ప్రతీ ఒక్కరూ పారదర్శకంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కూడా ఆయన ప్రజలను కోరారు. ఏదైనా రూపంలో ఎంతటి వారైనా అవినీతికి పాల్పడితే అలాంటి విషయాన్ని ప్రజలు తనకు నేరుగా తెలియజేయాలని మక్కాన్ సింగ్ ప్రజలను కోరారు. గతంలో జరిగిన వసూలు రాజాల విషయంలో ఇప్పటికే తన దృష్టిలో కొన్ని అంశాలు వచ్చాయని, అలాంటి సంఘటనలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, వారికి చట్టబద్ధంగా చేపట్టాల్సిన చర్యలు జరుగుతున్నాయని ఆయన సూచన ప్రాయంగా తెలిపారు. ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఇంతటి కఠినమైన విసయంగా బహిరంగంగా చెప్పడం పట్ల పలువురిలో చర్చనీయాంశంగా మారింది.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రజలకు పాలన మరింత చేరవయ్యేందుకు ప్రతి గడపకు సంక్షేమ కార్యక్రమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అనివార్య కారణాల వలన దరఖాస్తులు ఇవ్వలేని వారు ఈ నెల 6వ తేదీ లోగా గ్రామ పంచాయతీలో అందజేయవచ్చని తెలిపారు. 95శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు. 100 రోజుల్లో అర్హులకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు. అలాగే మూడపల్లి గ్రామంలో కూడా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, సర్పంచ్‌లు రాపల్లి గంగాధర్, చిలుక అంజిబాబు, సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ అశోక్ తదితరులున్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల కార్యదర్శి నాగండ్ల భూమేష్ కేక్ కట్ చేసి, స్వీట్లను పంపించి పెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భూమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పదేళ్ల నియంతృత్వ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ పాలన సాధ్యమవుతుందనీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా సీఎం రేవంత్‌రెడ్డి నేరవేర్చుతారని అన్నారు. కాంగ్రెస్ పాలన పై నమ్మకం పెట్టుకొని గద్దెనేక్కించిన ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ రుణపడి ఉందన్నారు. రానున్న రోజుల్లో మరింతా ప్రజలు మెచ్చే పాలనను సీఎం రేవంత్‌రెడ్డి అందిస్తారని అన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో రెండు అమలు చేసి, రాష్ట్ర ప్రజల అభిమానాన్ని చూరగొందన్నారు. మిగితా గ్యారంటీలను అమలు చేసి, రాష్ట్రాన్ని మరింతా అభివృద్ధి పథంలో తీసుక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను పూర్తి చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గత ప్రభుత్వ హయాంలో 2022లో వెలువడిన కానిస్టేబుల్ నోటిఫికేషన్ నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే మెడికల్ టెస్ట్‌లునిర్వహించి, ట్రైయినింగ్ ప్రక్రియ చేపట్టాలని కానిస్టేబుల్ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు పొంది ఆరు నెలలు గడుస్తున్న పలు కారణాల రీత్యా నియామక ప్రక్రియ పూర్తి కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని జవహార్ లాల్ స్టేడియంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో 46కు సంబంధించిన అంశాలను పరిశీలించి, అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘు, వినోద్, వివేక్, అజయ్, రియాజ్ తదితరులున్నారు.

### జడ్పిటిసి మంజూల ఆర్థిక సహాయం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన జంగామల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి 2500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండేపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసాని మహిపాల్ రెడ్డి, రాగిపెల్లి జీవన్ రెడ్డి, నక్క నరేష్, రాగిపల్లి రఘుపతి రెడ్డి, రాగిపల్లి భూపాల్ రెడ్డి, నెబూరి రాంరెడ్డి, మూర్తి మహిపాల్ రెడ్డి తదితరులున్నారు.

# పారదర్శకంగా ప్రజా పాలన

**- 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని 3, 4 వార్డుల్లో, కోడుముంజ గ్రామంలో ప్రజ పాలన కార్యక్రమాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. కోడుముంజ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని వార్డులలో సభ నిర్వహించి, ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. గ్రామంలో నిర్వహించే ప్రజా పాలన సభ ముగిసిన తరువాత కూడా ప్రజలు పంచాయతీ కార్యాలయంలో జనవరి 6 వరకు తమ దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని, ఈ మేరకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభించిందని, అర్హులందరికీ పథకాలు వర్తింపజేసేందుకు పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల సమయంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులతోపాటు ప్రజలు తమకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులను సమర్పిస్తే వాటిని ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేకరించి, సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. పాలనలో మార్పు కావాలని, ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ప్రజలు ఆకర్షించిన మార్పును వారికి అందించే దిశగా, పేదవాడి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు అందించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల జీరో టికెట్స్ జారీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5లక్షల నుంచి 10లక్షలకు పెంచడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తు దారులను చిరునవ్వుతో స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వేములవాడ ఆర్డీఓ, కౌన్సెలర్లు నిమశెట్టి విజయ్, మారం కుమార్, వంగల దివ్య శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, తోట రాజు, కోలకాని రాజు, నాగుల విష్ణు, తదితరులున్నారు.



# మేడిగడ్డ బ్యారేజీ వద్ద భారీ భద్రత ఏర్పాటు

**- మంత్రుల పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌పైన అందరి దృష్టి**

**- మరోసారి తెరపైకి మంథని నియోజకవర్గం**

**మంథని - ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు 5సంవత్సరాలు పూర్తికాకముందే ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగి పోవటంతో లక్ష కోట్లప్రజాధనం వృధా చేసి అవినీతికి పాల్పడిన గత ప్రభుత్వం బండారాన్ని బయటపెట్టడానికి నేడు మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ బ్యారేజీకి రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చి మేడిగడ్డ లోపాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార ప్రజలకు వివరించనుండగా ముందు జాగ్రత్తగా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. మంథని నియోజకవర్గంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ప్రాంతాన్ని రాష్ట్ర మంత్రులు ఇరిగేషన్ అధికారులు నిపుణులతో కలసి పరిశీలించి బ్యారేజీ లోపాలు అవినీతిపైన రాష్ట్ర ప్రజలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాగా రాష్ట్ర మంత్రులు ఇచ్చే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పైన మంథని నియోజకవర్గం ప్రజలతోపాటు రాష్ట్రంలోని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మంథని నియోజకవర్గంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పైన పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఈఎన్సీ వెంకటేశ్వర్ల ద్వార పూర్తి సమాచారాన్ని సేకరించటంతో పాటు గత వారం రోజులుగా మాజీ ఇంజనీర్లు ఇతర నిపుణులతో కలసి ప్రజెంటేషన్‌ను రూపొందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం దశనుండి దీనిని వ్యతిరేకిస్తున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు స్వయంగా రాష్ట్ర మంత్రి హోదాలో బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవినీతిపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుండటంతో దీనిపైన మరింత ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీకి వెళ్లే దారులను భూపాలపల్లి జిల్లా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇక్కడి ఎవరిని అనుమతించటం లేదు. కేవలం ప్రాజెక్టు నిర్మాణ సంస్థలు సంబంధిత ఇంజనీర్లను మాత్రమే లోపలికి అనుమతి ఇస్తున్నారు. నేడు జరిగే మంత్రుల పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌పైన అందరి దృష్టి ఉంది.



# రామగుండంలో ప్రజా పాలన ప్రారంభం

**- అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఈ కార్యక్రమం**

**- నియోజక వర్గంలో ప్రజా పాలన నిర్వహణకు 4 బృందాల ఏర్పాటు**

**- అవినీతి రహిత పాలనే ధ్యేయంగా ముందుకు పోదాం**

**- ప్రారంభ సభలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్‌లో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఇచ్చిన హామీలను అమలు పరిచి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకొని ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు ప్రజా పాలన నిర్వహిస్తున్నట్లు రాజ్‌ఠాకూర్ తెలిపారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించాలని, దరఖాస్తుదారులు ముందస్తుగా దరఖాస్తు నింపుకొని సభకు రావాలని ఆయన కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తులు చేస్తే సరిపోతుందని, అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్‌గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని ఆయన తెలిపారు. అలాగే ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించామని, ఆర్టీసీ బస్సుల సంఖ్య సైతం పెంచుతామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అనారోగ్య సమయంలో ఉపయోగంగా ఉండే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5లక్షల నుంచి 10లక్షలకు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు అధికారుల చుట్టూ తిరగకుండా ప్రజల దగ్గరికి అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరించే విధంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే అన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత మొదలగు పథకాలను అర్హులైన పేదలందరికీ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రజలంతా తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు తమ వద్దకు వచ్చి ప్రజా సమస్యలను అడుగుతున్నారని, ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ అధికారులకు వివరాలు తెలియజేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హత ప్రకారం పొందాలని అరుణశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్ రావు, మండల ప్రత్యేకాధికారులు శ్రీనివాసులు, మేరాజ్ మహమూద్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, ఎస్ఐ సుగుణాకర్, అర్బన్ మెప్మా పిడి రజనీ, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులున్నారు.




# రాముడిని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడుస్తా

**- కోదండ రామాలయంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పూజలు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని కోదండ రామాలయంలో అయోధ్య రామయ్య అక్షింతలతో పట్టభద్రుల ఎమ్మెల్సీ తీసుకొని,పూజలు చేశారు.కోదండ రామాలయంలో రాముల అక్షింతలు తాంబూలం నెత్తిన ఎత్తుకొని ఆలయంలో పూజలు చేశారు.శ్రీరాముడు సన్మార్గానికి మార్గదర్శకుడు.ప్రతి ఒక్కరూ రాముడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.రామాలయంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టినామని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు.కోదండ రామాలయం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాముడిలా అందరూ వ్యక్తిత్వం పెంపొందించుకోవాలి.

# ఆరు గ్యారెంటీలు అందరికీ అందించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలను అభయ హస్తం పథకం ద్వారా అందరికీ అందించాలనేదే మా ప్రభుత్వం యొక్క ఆలోచనని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రజల ముందుకు తీసుకు వచ్చిందని, ఇచ్చిన వాగ్దానం మేరకు ఆ గ్యారెంటీలు ప్రతీ అర్హులైన కుటుంబాలకు అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమాల సందర్భంగా ప్రతీ కుటుంబం నుంచి అర్జీలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమున్న వారందరూ పథకాలకు అర్జీలు పెట్టుకోవాలని ఆయన సూచించారు. జనవరి 6వ తారీఖు వరకు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలుంటాయని, తరువాత కూడా తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలతోపాటు ఆయా గ్రామ పంచాయతీల్లో కూడా తమ అర్జీలను అర్హులైన వారు అందజేయవచ్చని ఆయన సూచించారు. ఈ పథకాల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, అధికారుల పరిశీలన అనంతరం లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని ఆయన అన్నారు. ఎక్కడ కూడా అవినీతికి గానీ ఆస్కారం ఉండదని, ఎవరూ కూడా తొందరపడి మధ్యవర్తులను, లేక దళారులను నమ్మిమోసపోవద్దని, ఎవరైనా పథకాలను అందజేస్తామని మభ్య పెట్టిన, లేక అవినీతికి పాల్పడిన తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చిన, లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని, ఈ విషయంలో పోలీసులు కేసు నమోదు చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి, గెలిపించిన నియోజక వర్గ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో నియోజక వర్గాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆయన అభిప్రాయ పడ్డారు. మండలంలోని ఈసాల తక్కళ్లపల్లిలో 742, కొత్తపల్లిలో 164, పాలకుర్తిలో 461, రామారావుపల్లె 329 దరఖాస్తులు మొదటి రోజు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ లలిత, స్పెషల్ ఆఫీసర్లు శివయ్య, రవి శంకర్‌తోపాటు ఎంపిఓ షబ్బీర్ పాషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

**- అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా పాలన కార్యక్రమం జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంపై సందేహాలు, దరఖాస్తులు సమర్పించడంలో సమస్యలున్న వారు కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ 7995070699ను సంప్రదించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు కంట్రోల్ రూంకు సంప్రదించవచ్చని చెప్పారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఆర్‌బిఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజీ కళాశాలలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో మహిళల ఉద్యోగ అవకాశాలు అనే అంశం మీద గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా ఉన్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, హైదరాబాద్ బ్రాంచ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రభుతి సమాల్, తాన్యాసంగ్మా, మేనేజర్, ఆర్‌బిఐ, హైదరాబాద్, వసుప్రద, అసిస్టెంట్ మేనేజర్, ఆర్‌బిఐ హైదరాబాద్‌లు ప్రసంగించారు. వారి ప్రసంగంతో పాటు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో మహిళాలకు ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ పరీక్షా విధానంతో పాటుగా మూడు దశలలో నిర్వహించే ఉద్యోగానికి ప్రతి సెక్షన్‌కు సంబంధించిన ప్రశ్నలను, అలాగే మూడవ దశలో నిర్వహించే పర్సనల్ ఇంటర్వ్యూలో పాటించే నియమాలను విశదీకరించారు. వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రెండవ దశలో ఉపయోగపడే జనరల్ స్టడీస్ మీద పట్టు సాధించాలని, జాతీయ స్థాయిలో తమ విద్యార్థినులు అవకాశాలను అంది పుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర బృందం

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర తొలి మెట్టు బృందం సభ్యులు దండం రాజు, సురేఖలు గురువారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న బోధనాభ్యసన విధానాన్ని పరిశీలించి, పాఠ్యాంశాలకు అనుగుణంగా బోధన కృత్యాలు చేపట్టాలనికోరారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని గమనించి, పాఠ్య ప్రణాళిక ప్రమాణాలకనుగుణంగా సాగుతూ కృత్యాలుక నిర్వహిస్తూ బోధన కొనసాగించాలని అన్నారు. విద్యార్థుల కనీస అభ్యసన బాగుతుందని, వర్క్‌షీట్స్ ఉపయోగిస్తూ బోధన సామగ్రి వినియోగించాలని అన్నారు. గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులకు ఇవ్వాలని అన్నారు. పేరెంట్, టీచర్స్ మీటింగ్స్ ప్రతి నెల జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, కట్కూరి ముఖేష్, రాకం రవి కుమార్ తదితరులున్నారు.



# రుణం ఇవ్వడం లేదంటూ బ్యాంకు ముందు మహిళ నిరసన

**- సంవత్సరంగా బ్యాంకు చుట్టు తిప్పుకుంటున్నారంటూ ధ్వజం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం కేడీసీసీ బ్యాంకు ముందు ఇందుర్తి గ్రామానికి చెందిన దుస్స రాజమణి అనే వితంతు మహిళ తనకు రుణం ఇవ్వడం లేదంటూ బ్యాంకు మెట్ల మీద కూర్చొని గురువారం రోజున నిరసన తెలిపింది. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం కాలంగా తనకు ఉన్న నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిపై రుణం ఇవ్వమంటూ తిరుగుతున్నానని, తనకు ఆన్‌లైన్ వన్ బీ, ధరణీ పట్టా పాస్ బుక్కు కూడా ఉన్నదని, రుణానికి సంబంధించిన బ్యాంకు ఫారాలు కూడా ఇచ్చారని, తహశీల్దార్ కార్యాలయంలో మాటీగేజీ కూడా చేసుకోమంటే చేసుకున్న కొన్ని నెలల తరువాత కోర్టు కేసు ఉన్నదంటూ చెబితే కోర్టు కాగితం కూడా తెచ్చానని, కోర్టుకు సంబంధించిన న్యాయవాదితో కూడా బ్యాంకు వాళ్ళకు మాట్లాడించినా ఒప్పుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొంతమంది కావాలని తనకు రుణం ఇవ్వవద్దని చెప్పిన మాటలు విని నన్ను ఈ విధంగా మానసికంగా వేధింపులకు గురిచేస్తుండటంతో దిక్కు తోచని స్థితిలో బ్యాంకు మెట్ల మీద కూర్చొని నిరసన వ్యక్తం చేయాల్సి వచ్చిందని ఆవేదనతో విలేకరుల సమావేశంలో తెలిపింది. ఇట్టి విషయంపై బ్యాంకు మేనేజర్ అనితను ప్రభాతవార్త వివరణ కోరగా రుణం విషయంలో రాజమణికి చెందిన భూమి కోర్టు కేసులో పెండింగ్ ఉండటం వలన రుణం ఇవ్వలేకపోతున్నామని, కోర్టు వివాదం ముగిసినట్లుగా తగిన పత్రాలను సబ్మిట్ చేస్తే తప్పకుండా రుణం ఇస్తామని తెలిపారు. రుణం ఇచ్చేది, లేనిది ప్రాథమిక స్థాయిలోనే చెబితే నేను బ్యాంకు చుట్టు తిరగకుండా, కాలం వృధా చేసుకోకుండా, మాటీగేజీ స్లాట్ బుక్ చేసుకుండా ఉంటే నాకు ఖర్చు కూడా తప్పేదని, ఇలా రుణాల పేరుతో వితంతు మహిళా అని చూడకుండా తిప్పకోవడం సరికాదని, ఎవరో అజ్ఞాత వ్యక్తులు చెప్పిన మాటలు వినడం భావ్యం కాదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది.



## ప్రజాపాలనలో కార్యక్రమంలో 1159 దరఖాస్తుల స్వీకరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** మున్సిపల్ పరిదిలోని అభయ హస్తం అర్హులందరు పట్టణంలో జరిగే ప్రజపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ అన్నారు.సిరిసిల్ల పట్టణంలో అర్డివో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు.రెండు సెషన్‌లలో 1159 దరఖస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించే అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమంలో అన్ని వార్డులలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అర్హులందరు దరఖస్తు చేసుకోవాలని అన్నారు. 1నుండి 10 వార్డుల వరకు ప్రజాపాలన నిర్వహించడం జరిగిందని అన్నారు. అన్ని వార్డులలో ప్రజాపాలలో భాగంగా దరఖస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టన సిఐ ఉపేందర్, మున్సిపల్ పట్టన ప్రణాళిక అధికారి అనార్స్,మున్సిపల్ మోప్మా సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## ప్రజా పాలన గ్రామ సభలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**చందుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలన గ్రామ సభలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కలెక్టర్ పూజారి గౌతమి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఆశిరెడ్డిపల్లి, అనంతపల్లి గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలను ఆకస్మికంగా తనిఖ చేసి గ్రామ ప్రజల నుంచి వివరాలను సేకరించారు. ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమయ పాలన పాటిస్తూ ప్రజలకు సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, సర్పంచ్‌లు అంచ సుమ శ్రీహరి రెడ్డి, ఐతం దేవేంద్ర, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## భగవతిలో చిన్నారుల పార్క్ సందర్శన



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భగవతీ ప్రీ ప్రైమరీ కిడ్స్, ఒకటి, రెండవ తరగతుల విద్యార్థులు కరీంనగర్ డీర్ పార్క్‌ను సందర్శించి ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. చిన్నారులకు పరిసరాలు, జంతువుల పట్ల అవగాహన కల్పించడానికి గాను డీర్ పార్క్‌కు తీసుకెళ్లారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కేరింతలతో పక్షులు, జంతువులను గమనిస్తూ కలియ తిరిగారు. తమదైన ప్రపంచంలో విద్యార్థులు ఎంతో ఆనందంగా గడిపారు. కేవలం చదువే కాకుండా చిన్నారులకు పరిసరాల విజ్ఞానం కూడా ఎంతో అవసరం అని, మన చుట్టూ తిరిగే మూగ జీవుల పట్ల అవగాహన కల్పించడం కూడా ముఖ్యం అని, ఇలాంటి పార్క్‌ల సందర్శన ఎంతో అవసరం అని పాఠశాల కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి తెలియజేస్తూ చిన్నారులకు తమ అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంతో పాటు పలు డివిజన్‌లలో ఘనంగా జరిగాయి. మొదట ముకరాంపురలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం నగరంలోని ఇరవై ఏడు డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మహమ్మద్ భారీ, సిరాజొద్దిన్ ఆధ్వర్యంలో, పదకొండవ డివిజన్ కట్ట రాంపూర్ జెండా గద్దె వద్ద నెల్లి నరేష్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టడానికి ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సాధించి తదనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, షేహెన్న, మెరాజ్, పొరండ్ల రమేష్, కట్ల సతీష్, సిరాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యలో పట్టా అందుకున్న డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాకు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక విద్య (మేధో వైకల్యం) పట్టా అందుకున్నారు.గురువారం డా.బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం జూబ్లీహిల్స్ నందు 25వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తీర్ణత సాధించిన వారందరికీ పట్టా ప్రధానోత్సవం కార్యక్రమం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ యం.జగదీష్ కుమార్,ప్రొ.విఎస్ ప్రసాద్,ఉపకులపతికి కె.సీతారామరావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టా ప్రధానోత్సవం కార్యక్రమంలో అట్ల శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక విద్య (మేధో వైకల్యం)లో పట్టా అందుకోవడం పట్ల డా.బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, సభ్యులు మేతరి సింపోనియా అభినందించారు.



# ప్రజాపాలనకు అనుహ్య స్పందన

**బారులు తీరిన లబ్ధిదారులు..**

**స్వయంగా దరఖాస్తు తీసుకున్న ఎమ్మెల్యే కౌశిక్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు సంక్షేమ పథకాల హామీని అధికారం చేపట్టిన అనతికాలంలోనే అమలు చేస్తుండడంతో గురువారం ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో, మున్సిపాలిటీలలో దరఖాస్తులు పెట్టుకోవడానికి అర్హులైన పేద, మధ్య తరగతి వర్గాల నుండి అనుహ్య స్పందన లభించింది. హుజురాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, తహసిల్దార్ విజయ్‌కుమార్, ఎడిఎ సునీతల ఆధ్వర్యంలో ఉదయం 8గంటలకే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఇదే విధంగా మండలంలోని అన్ని గ్రామాలతో పాటు జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారిగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించగా, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల పరిధిలో ప్రజాపాలన దరఖాస్తులకు ప్రజలు ఉదయం నుండి, సాయంత్రం వరకు దరఖాస్తులు ఇవ్వడానికి పోటెత్తారు. పలు మండలాలలో ప్రభుత్వం చెప్పిన విధంగా దరఖాస్తులు ఉచితంగా ఉందుబాటులో లబించగా, 20-50 రూపాయలు పెట్టి కొనుగోలు చేసారు. హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి చెల్పూర్, వీణవంక, చెల్లూర్ గ్రామాలలో ప్రజల నుండి స్వయంగా దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎలాంటి కొర్రిలు లేకుండా కాలయాపన చేయకుండా, అర్హులైన పేదలందరికి అందించాలని విజ్ఞప్తి చేసారు. తహసిల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ దరఖాస్తులు పెట్టుకోవడానికి ఈరోజు మొదలుకుని, 6వ తేది వరకు అన్ని గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వ సిబ్బంది దరఖాస్తులు స్వీకరిస్తారని ప్రజలు ఎలాంటి వ్యయ, ప్రయాసాలకు లోనకాకుండా దరఖాస్తులు ఫారంలను ప్రభుత్వ సిబ్బంది నండి తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధేశానుసారం 6వ తేది తర్వాత కూడా అర్హులైన పేదలు, వారి కావల్సిన ఆరు సంక్షేమ పథకాలలో దేనిని కోరుకుంటున్నారో.. ఆ తదుపరి తహసిల్దార్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ విజయ్‌కుమార్, ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్‌లు విజ్ఞప్తి చేసారు. జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో తహసిల్దార్లు, ఎంపిడివోలు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు, సర్పంచులు, అంగన్వాడీ వర్కర్లు, మెప్మా సిబ్బంది దరఖాస్తులు స్వీకరించారు.

# పాశ్చాత్య కళలకు ప్రాణం పోస్తున్న చిన్నారులు

**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కు ఎన్నికైన**

**న్యూ మిలీనియం స్కూల్ విద్యార్థినీలు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన ఇద్దరు చిన్నారులు వరల్డ్ రికార్డ్ ఆఫ్ గిన్నిస్ బుక్ కు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ చిన్నారులకు అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ పి. విశ్వనాథ రెడ్డి, జమ్మికుంట పట్టణంలో గల న్యూ మిలీనియం స్కూల్స్ లో ఆరవ తరగతి చదువుతున్న వేముల శర్విక, మూడో తరగతి చదువుతున్న ఆరాధ్య శ్రీ ఇద్దరు చిన్నారులు ఈనెల 24వ తేదిన హైదరాబాద్ లోని భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచి పూడీ నృత్య పోటీ లలో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరచడమే కాకుం డా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదిం చుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. చిన్నా రులు ఇద్దరు కూడా చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. చిన్నారుల ఉత్సాహాన్ని చూసి వారి తల్లిదండ్రులు వారికి కూచిపూడి లో శిక్షణ ఇప్పించడం హర్షించదగ్గ విషయమని వారు తల్లిదండ్రులకు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ రెడ్డితో పాటు ఇంచార్జీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

**ఎంతో మంది విద్యార్థులను**

**తీర్చిదిద్దుతున్న తపస్వీ డ్యాన్స్ అకాడమీకి**

**ప్రత్యేక కృతజ్ఞతలు.**

పాశ్చాత్య సంగీతానికి అలవాటు పడి నాటి కలను మర్చిపోతున్న ఈరోజుల్లో కూచిపూడీ, భరతనాట్యం లాంటి కలలను విద్యార్థులకు నేర్పిస్తూ ఎంతో మంది చిన్నారులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళిన ఘనత తపస్వి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకురాలు డాక్టర్ శ్వేతను పలువురు, ప్రముఖులు పట్టణ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా తపస్వీ డాన్స్ నిర్వాహకులు డాక్టర్ శ్వేత మాట్లాడుతూ.... జమ్మికుంట పట్టణానికి చెందిన 14 మంది చిన్నారులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎన్నుకోవడం జరిగిందని, పిల్లలందరూ కూడా శ్రద్ధతో డాన్స్ పట్ల మంచి విశ్వాసంతో నేర్చుకుని ఇటు మా అకాడమీకి అటు పాఠశాలకు వారి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం సంతోషంగా ఉందని, వారు భవిష్యత్తులో మంచి స్థానంలో నిలబడతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని గునిపర్తి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. గురువారం మొదలైన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలం గునిపర్తి గ్రామంలో మం డల తహశీల్దార్ మాధవి ఆధ్వర్యంలో ఆరు గ్యారం టీల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ప్రారంభిం చారు. ఈ దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను హన్మకొండ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా గునిపర్తి గ్రామాన్ని సందర్శించి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ప్రజలందరూ ప్రజాపాలనలో ఆరు గ్యారంటీల దరఖాస్తులను తగు విధంగా పూరించి అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఆటంకం రాకుండా దరఖాస్తు ఫారాలను తగు విధంగా నింపే విధంగా ప్రజలకు సహకరించాలని అధికారులకు ఆడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా సూచించారు. కమలాపూర్ మండలంలోని నాలుగు గ్రామాలలో 1555 రేషన్ కార్డు దరఖాస్తులు ఉండగా గురువారం 164 దరఖాస్తు ఫారాలను స్వీకరించినట్లు ఎంపిడివో బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్ధార్ మాధవి, ఆర్ఐ లు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, సర్పంచ్, అధికారులు, గ్రామ పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-తుమ్మేటి సమ్మిరెడ్డి**

కమలాపూర్, ప్రభాత వార్త:



పేద ప్రజలకు ఆరు గ్యారంటీలు అందేటట్లు అధికారులు చూడాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి పేర్కొన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో అంబాల గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను పేద ప్రజలందరికి అందేటట్లు చూడాలని అధికారులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కో ఆర్డినేటర్ తౌటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, సీనియర్ నాయకులు నాంపల్లి ప్రభాకర్, బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, విష్ణుదాస్, వంశీ, శివ కృష్ణ, ఆడేపు విజయలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతుల కూతురు తక్కళ్ళపల్లి కావ్య రావు- కళ్యాణ్ రావుల వివాహం గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అంజన టౌన్ షిప్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అదే విధంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, విప్ బీర్ల ఐలయ్య, మాజీ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**
**- గ్యారెంటీ పథకాల అమలుపై అపోహలు వద్దు**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం రూపకల్పన చేశామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. గురువారం మండలంలోని మియాపూర్ గ్రామంలో ఉదయం ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామ సభలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో ముందస్తుగా ప్రజా పాలన కార్యక్రమం ఉద్దేశించి వివరిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని సంబంధిత అధికారులకు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను ప్రజా పాలన కార్యక్రమంలో సమర్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని, గ్రామంలోని అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహిచాలని ఎమ్మెల్యే సూచించారు. గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని, అనవసరమైన అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జడ్పిటిసి స్వరూప, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త



## ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గురువారం మండల కేంద్రంలోని పద్మ నాయక కల్యాణ మండపంలో రెండు, మూడు వార్డులకు సంబంధించిన లబ్ధిదారులకు మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. ఉదయం 8గంటల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకొని దరఖాస్తులు చేపట్టారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలకు సహకరిస్తూ ప్రజా పాలన పత్రాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించగా, లబ్ధిదారులు వార్డు అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, వార్డు కౌన్సెలర్లు మహమ్మద్ నిషాద్ రఫీక్, గాజుల లక్ష్మి రాయమల్లు, ఊట్ల వరప్రసాద్, దున్నపోతుల రాజయ్య, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ భాస్కర చారి, ఎఈ శంకర్, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బందితోపాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని లక్ష్మినగర్‌లోని రీగల్ షూ మార్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ హాజరయ్యారు. అనంతరం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆ తరువాత రామగుండం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన తెలంగాణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని, ఇటు వంటి సదవకాశాన్ని అర్హులైన ప్రతి పేద కుటుంబం వినియోగించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, పెద్దెల్లి ప్రకాష్, గట్ల రమేష్, కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, నాయకులు చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, దూళికట్ట సతీష్, కళ్యాణి సంహాచలం, బొమ్మక రాజేష్, గడ్డం శేఖర్, ఫజల్, ఈదునూరి హరిప్రసాద్, అప్పసి శ్రీనివాస్, పంజా శ్రీనివాస్, అఖిలేష్, మల్లయ్య గౌడ్, సాజీద్ తదితరులున్నారు.



## సింగరేణి యూనియన్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో జరిగిన యూనియన్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆర్జీ 1 అధికారులతో జిఎం చింతల శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియాలో యూనియన్ ఎన్నికలకు సంబంధించిన గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ఎన్నికల బూత్స్ ఏర్పాట్లు, సౌకర్యాలు, భద్రత నిర్వహణలో బాధ్యత వహించిన సంబంధిత అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఈఅండ్ఎం రాంమ్మూర్తి, ఏజంట్ చిలక శ్రీనివాస్, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, డిజిఎం ఫైనాన్స్ ఎస్.ధనలక్ష్మి బాయి, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, డివైసిఎంఓ కిరణ్ రాజ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, బాలసుబ్రహ్మణ్యం, అభిలాష్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, పర్సనల్ మెనేజర్ కిరణ్ కుమార్, నరేన్ చక్రవర్తి, సీనియర్ పివో బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, ఎస్ఈ వసంత్ కుమార్, ఇతర మైన్స్ మెనేజర్లు, సంక్షేమాధికారులు, ఇతర అధికారులున్నారు.

# ప్రజల వద్దకే ప్రజా పాలన

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**
**- హనుమంతునిపేటలో ప్రజా పాలన కార్యక్రమం**
**- దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమాన్ని ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనేది ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, ఆరు గ్యారెంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుందని, ముందుగానే ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంచడం జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. మిగతా 4 పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులున్న అధికారులు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జడ్పి సీఈవో శ్రీనివాస్, ప్రజా పాలన ఇన్‌ఛార్జి అధికారులు, ప్రభుత్వ అధికారులు, సర్పంచ్, ఎంపిటిసి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కడార్ల శ్రీనివాస్, కటాక్కురి సుధాకర్ రెడ్డి, గన్నమనేని తిరుపతి రావు, రియాల్టర్ గుజ్జుల కుమార్, లింగరావు, వాసు, సతీష్, ప్రసాద్, రమేష్, శ్రవణ్, సుధాకర్ రావు, ఎదల్లి శంకర్ తదితరులున్నారు.

## సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.



# ఎఐటియుసి గెలుపుతో సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఎఐటియుసి ఘన విజయం సాధించిన సందర్భంగా గురువారం జిడికె ఓసిపి 5లో సంబురాలు ఘనంగా జరిపారు. ప్రాజెక్ట్‌పై బాణ సంచాలు పేల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎఐటియుసి ఉపాధ్యక్షుడు మహేష్, గండి ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ప్రభుదాస్, ఎడవెల్లి రాజిరెడ్డి, ఈ.సత్యనారాయణ, పరుశ రాములు, పాపన్న, ఎస్.సత్యనారాయణ, తిరుపతి కార్మికులున్నారు.

# ఆరు గ్యారంటీలకు అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలి

**- మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అర్హులందరూ తప్పకుండా దరఖాస్తు చేసుకో వాలని మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని 1వ, 2వ వార్డులలో దరఖాస్తుల స్వీకరణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు, 2500 మహిళా పెన్షన్, ఐదు లక్షల గృహ రుణం, వృద్దాప్య ఫించన్, 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వీటికి అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ నరేందర్ ఈ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, మున్సిపల్ ఎఇ రాజేశం, వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, జూనియర్ సహాయకులు వార్డు ఆఫీసర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిని రవి మాట్లాడుతూ 28 డిసెంబర్ 1885 దేశ నలుమూలల నుండి 72 మంది ప్రతినిధులు బొంబాయి లోని గోకుల్ దాస్ తాజ్ పాల్ సంస్కృత కళాశాలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపించబడిందని తెలిపారు. ధనిక, మధ్య తరగతి, పేదల మధ్య అసమానతలు తొలగించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు సోనియా గాంధీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి గురువారం నుండి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించి 6 గ్యారంటీల పథకాలను అమలులోకి తీసుకురావడానికి లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, పింగళి రాకేష్, పూరేళ్ళ రాకేష్, ఎండి సలీం, పోతిరెడ్డి మల్లయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు సజ్జు, పర్లపల్లి నాగరాజు, అల్లం చంద్రయ్య, పొనగంటి రవీందర్, పొనగంటి మల్లయ్య, మొలుగూరి పద్మావతి, అశోక్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భీమా మీ కుటుంబానికి ధీమా

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ప్రతి ఖాతాదారుడు భీమా చేసుకుని కుటుంబానికి భద్రత కల్పించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారి దేవరకొండ రమేష్ పేర్కొన్నారు. భీమా ప్రయోజనాలు, రుణాల సద్వినియోగం తదితర అంశాలపై టిజిబి ఖాతాదారులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారుడు కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన చీర సురేష్ నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడు ఎస్‌బిఐలో జనరల్ ఇన్సూరెన్స్ 20 లక్షల పాలసి తీసుకోగా గురువారం మృతుడి భార్య ఉమ, కుమారుడికి భీమా చెక్కును జనరల్ మేనేజర్ దేవరకొండ రమేష్ అందజేశారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు భీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్, సీనియర్ మేనేజర్ సాయికృష్ణ, మర్రిపల్లి గూడెం బ్రాంచ్ మేనేజర్ నరసింహ రావు, ఫీల్డ్ ఆఫీసర్ అపర్ణ, క్యాషియర్ రాము, సీనియర్ మేనేజర్ సాయికృష్ణ, బిపి రాజు, ఖాతాదారుడు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న చాకుంటలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని చాకుంట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ జక్కని నరేందర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చింతల శ్యాం సుందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. అధ్యక్షులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి తో పాటు పలువురు మాట్లాడుతూ 138 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజా సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తూ ప్రపంచ దేశాల మన్ననలను పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ భగవాన్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సునీల్, మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్, నాయకులు రామ్ రెడ్డి, సమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి, గట్టయ్య, నరేష్, తిరుమలేష్, కుమార్, సంపత్, రజాక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండలంలో అభయహస్తం గ్యారెంటీల ధరఖాస్తుల స్వీకరణ

బుగ్గారం,ప్రభాతవార్త :

బుగ్గారం మండలంలో గురువారం రోజున ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టే అభయహస్తం ఆరు గ్యారంటీల సంబంధించిన పథకాల కొరకై ధరఖాస్తులు అధికారులు సేకరించడం జరిగింది.ప్రజలకు ఇబ్బంది కలగకుండా బుగ్గారంలో 12 ధరఖాస్తుల స్వీకరణ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది.గోపులాపూర్ గ్రామంలో 9 కౌంటర్లు ఏర్పాటు చేసే లబ్దిదారుల నుండి ధరఖాస్తులు తీసుకోవడం జరిగింది.ధరఖాస్తు చేసుకోని వారి కొరకు స్థానిక గ్రామ పంచాయతీలో జనవరి ఆరో తేది వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధికారులు తెలియజేయడం జరిగింది.ప్రజలు ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు,మండల అధికారులు,కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చొప్పదండి వార్త



# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, మణికంఠ ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ కొత్త గంగారెడ్డి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు 20116/- రూపాయల నగదును ఆలయ కమిటి నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటి చైర్మెన్ బొడిగె వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, ఆలయ కమిటి నాయకులు చేపూరి సత్యనారాయణ గౌడ్, గుర్రం సమరసింహారెడ్డి, ఎన్నం మునిందర్, ఉస్కె రాజశేఖర్ రెడ్డి, బత్తిని ప్రశాంత్, మేడి మల్లేశం గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్, సంజీవ్, బత్తిని సంపత్, గుర్రం ఆనందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈ నెల 20 నుండి 23వరకు హైద్రాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని తమ పాఠశాల విద్యార్థి పి. శ్రీహరి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీహరిని అత్యున్నత శిక్షణను ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. తమ పాఠశాల నుండి చాలా సంవత్సరాల తర్వాత జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక కావడం హర్షనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ మమత, పాఠశాల సిబ్బంది నాగభూషణం, రబీయా, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల పరిధిలోని ఆవునూర్, తుర్కపల్లి, బందనకల్, వెంకట్రావ్‌పల్లె గ్రామాలలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ విధానాలను పరిశీలిస్తూ, తగుసూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు వంద రోజుల గడువులో అమలు చేస్తామని చెప్పి కేవలం నెల రోజులు గడవక ముందే ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ అమలుకు శ్రీకారం చుట్టి చరిత్ర సృష్టించింది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను సంవత్సరాలు గడుస్తున్న అమలు చేయలదేని ఎద్దేవ చేశారు. ఆవునూర్, తుర్కపల్లి గ్రామాల్లో ఎంపిడిఓ రమాదేవి, బదనకల్, వెంకట్రావ్‌పల్లి గ్రామాల్లో తహశీల్దార్ గణేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎంపిటిసి గుడెల్లి శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సారగొండ రాంరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారీ నర్సింలు, బిసి సెల్ మండల అధ్యక్షుడు శీలం ప్రశాంత్, మండల సోషల్ మీడియా ఎదునూరి భాను చందర్, యూత్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, ఆవునూర్ గ్రామ వాఖ అధ్యక్షుడు బత్తుల నవీన్, బదనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాయం రంజిత్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, రాజయ్య, రాకేష్ తదితరులున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం హనుమంత రెడ్డి, దూది శ్రీనివాస్ రెడ్డి, ఇందూరి మధు, ముస్కు ముకుంద రెడ్డి, పొద్దుపొడుపు లింగారెడ్డి, చంటి ప్రసాద్, మల్లారపు రాజయ్య, బాణాల రవీందర్ రెడ్డి, ఈసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# గురుకులలో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## నర్మాల టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ ప్రిన్సిపాల్ నిర్మల

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మాల సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను విటీజిసెట్ 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నిర్మల గురువారం తెలిపారు. 5వ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని, విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థులు జనవరి 6వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు పాఠశాల కార్యాలయ సిబ్బందిని సంప్రదించవల్సిందిగా పేర్కొన్నారు. అదేవిధంగా గురుకుల విద్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నడుపబడుతున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం 2024-25గాను ఎంపీసీ, బైపీసీ, ఎంఇసీ, సీఇసీ గ్రూపుల యందు ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. జనవరి 15లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

## -తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు డిసెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని రామాంజనేయతండాలో గురువారం జరిగిన ప్రజాపాలన ప్రారంభ గ్రామసభలలో తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను,ఆరు గ్యారంటీ పథకాలను అరు ్హలంతా సక్రమంగా ఉపయె ాగించుకోవాలని కోరారు.ప్రజాపాలన,దరఖాస్తుల స్వీకరణ గురించి వివరించారు.ఈ సభలలో ససర్పంచ్ బదావత్ పోరి,ఆర్డీఓ జగదీశ ్వర్‌రెడ్డి, ఎస్ఐ సురేష్‌యాదవ్,మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుద ేవరావు,పెద్ది శ్రీనివాస్‌గౌడ్,ఆర్.వెంకటే శ్వరరెడ్డి,డాక్టర్ వేణుగో పాల్, శ్రీనివాస్,సందీప్‌రెడ్డి,వెంకన్న,చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్నిశాఖల ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు,తండా ప్రజలంతా పాల్గొ న్నారు.

# సమస్యల పరిష్కారంలో రాజీపడేది లేదు

## - ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

సమస్యల పరిష్కారంలో రాజీ పడేది లేదని సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు గురి కాకుండా కార్మికులు ఓటు వేయడం అభినందనీయమని అన్నారు. ఓటు వేసి గెలిపించిన కార్మికులు, సహకరి ంచిన యూనియన్ నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ము ందుకు సాగుతామని అన్నారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, స్వామి, రంగు శ్రీనివస్, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎన్‌క్యూఎఎస్ కేంద్ర బృంద వైద్యులు గురువారం పరిశీలించారు. జాతీయ నాణ్యత ప్రకారం రోగులకు అన్నిరకాల వైద్యసేవలు రోగులకు అందుతున్నాయా లేదాని ఆస్పత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాలైన వైద్య సేవలు ఫార్మసీ, ఓపీ, లేబర్‌రూం, పీహెచ్‌సీ రికార్డు, టీబీ రికార్డు, ఇన్‌పేషెంట్ వార్డు తదితర వాటిని పరిశీలించారు. ఎన్‌క్యూఎఎస్ బృందానికి చెందిన వైద్యులు మనీష్‌కుమార్, ప్రియాంక జయన్‌లు పరిశీలించి, ఆరోగ్య కేంద్రంలోని వైద్య సేవలు, సమస్యలను ఆస్పత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలు, నాణ్యత ప్రమాణాలపై కేంద్ర బృందం ఈ సందర్భంగా హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఉమాదేవి, జిల్లా క్వాలిటీ మేనేజర్ విద్యాసాగర్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రమేష్, మహిపాల్, నాగరాజులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ

మోతె, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం ధం ర్ఖాస్తు స్వీకరణ గురువారం మండల పరిధిలోని బల్లుతండా, బోడబం డ్లగూడెం, అప్పన్న గూడెం, కరక్కాయల గూడెం గ్రామాల్లో అధికారులు ప్రారంభించారు.

# జనవరి 31లోగా పాలిటెక్నిక్ బ్రిడ్జ్ కోర్సులో చేరాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఐటిఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం నందు ప్రవేశం కోసం బ్రిడ్జ కోర్సు చేయడానికి ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు జనవరి 31లోగా చేరాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఎ.నర్సింహా చారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 60శాతం మార్కులతో ఐటిఐ రెండు సంవత్సరాల కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం నందు ప్రవేశం కోసం బ్రిడ్జ్ కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుందని, బ్రిడ్జీ కోర్స్ చేసేందుకు ఆసక్తి, అర్హత గల ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు జనవరి 31లోగా చేరాలని, బ్రిడ్జ్ కోర్సులో సీట్ల కేటాయింపు మెరిట్ ప్రకారం ఐటిఐ మార్కుల ప్రాతిపదికన జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జనవరి 2న సదరం స్లాట్ బుకింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జనవరి 2న మంగళవారం ఉదయం 11.35గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంప్‌కు వచ్చే సందర్భంలో దరఖాస్తు దారు దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్ష కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని ఆయన తెలిపారు.

# నేటి జిల్లా పరిషత్ సర్వ సభ్యసమావేశం వాయిదా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నేడు శుక్రవారం రామగుండం ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో నిర్వహించాల్సిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు జడ్పి సిఈవో శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజా పాలన కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ఈ సమావేశం వాయిదా వేసినట్లు, తదుపరి తేదీ తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రజలకు పాలన మరింత చేరవయ్యేందుకు ప్రతి గడపకు సంక్షేమ కార్యక్రమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అనివార్య కారణాల వలన దరఖాస్తులు ఇవ్వలేని వారు ఈ నెల 6వ తేదీ లోగా గ్రామ పంచాయతీలో అందజేయవచ్చని తెలిపారు. 95శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు. 100 రోజుల్లో అర్హులకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు. అలాగే మూడపల్లి గ్రామంలో కూడా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, సర్పంచ్‌లు రాపల్లి గంగాధర్, చిలుక అంజిబాబు, సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ అశోక్ తదితరులున్నారు.

# రైతులకు కోడెల అందజేత

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి 10 మంది రైతులకు ఉచితంగా కోడెలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చిలుక రమేష్ మాట్లాడుతూ కోడెలను రైతులు వ్యవసాయానికి వాడుకోవాలని, సేంద్రీయ ఎరువు పద్ధతిలో వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరి సతీష్ పండు, మహేష్, ఐ న్యూస్ రిపోర్టర్ ప్రశాంత్, రామకృష్ణ, రవి, రామ్ రెడ్డి, శ్రీనివాస్, లింగయ్య యాదవ్, నారాయణ, రైతులున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి అనేక సేవలందించిందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలుచేస్తుందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాల పార్టీ

## మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



139వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాలు ఆంగ్లేయులతో పోరాటం చేసి బ్రిటీష్ రాక్షస పాలన నుంచి దేశ ప్రజలకు విముక్తి కలిగించి, బానిసత్వం సంకేళ్లను తెంపి దేశానికి పురుడు పోసి స్వతంత్రం తీసుకు వచ్చిందికాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కరువు కాలంలో దేశ ప్రజలు ఆకలితో పస్తులుంటే ఎఫ్‌సిఐ తీసుకు వచ్చి దేవ ప్రజలకు రేషన్ ద్వారా సరుకులను పంపిణీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. వ్యవసాయం లేని వారికి భూములు ఇచ్చి బావులు తవ్వి వ్యవసాయ ఉత్పత్తులు ఎదిగే విధంగా కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, రైల్వే విమానశ్రయాలు, ప్రాజెక్టులు అనేక అభివృద్ధి పనులు నిర్మించారని అన్నారు. ప్రపంచ చిత్ర పటంలోనే ఆధునిక భారత దేశంగా ఉందంటే కాంగ్రెస్‌తో సాధ్యమైందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమైందని, కాంగ్రెస్ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ అని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాట్లాడుతూ ఎన్నో సేవలను అందించిన కాంగ్రెస్ పార్టీ స్వర్గీయ రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీ హామీలను వంద రోజుల్లో గడువులోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హస్తం సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని తంగళ్ళపల్లి మండలంలోని అంకిరెడ్డి పల్లె, అంకుసాపూర్ గ్రామాల్లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఎంపిడివో లచ్చాలు, వైస్ఎంపిపి జంగటి అంజయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండేటి రాజేష్ ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చాట్ల సదానందం, కేశవులు, హరిహర దేవనపల్లి చక్రపాణి, మార్క రాజు, గడ్డం తిరుపతి, అనుము రాములు, పోగుల వీరారెడ్డి, మార్కండేయ, మలరెడ్డి తిరుపతి రెడ్డి, మెరుగు రాజేశం, సునీత, సాంబయ్య, మోతుకు అవినాష్, పూజారి రాకేష్, మారం కుమార్, పూర్ణ చందర్, మసుఖ్ రబానీ, నగవెల్లి శంకర్, బుర్ల సంపత్, గుండేటి రమేష్, అజయ్, శ్రీనివాస్, మహేష్, ఓదెలు, శంకర్ నాయక్ తదితరులున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

## - జడ్పిటిసి మంజూల

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో జడ్పిటిసి మంజూల పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు అందరూ సద్వినియోగించుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లచ్చాలు, ఎంపిటిసి సిలివేరి ప్రసూన, కాంగ్రెస్ మహిళా నాయకురాలు హారిక రెడ్డి తదితరులున్నారు.

# మంథని సింగిల్‌విండో చైర్మన్‌పైన అవిశ్వాస నోటీసులు ఇచ్చిన డైరెక్టర్లు

## నోటీసుపైన 9 మంది డైరెక్టర్ల సంతకాలు

మంథని - ప్రభాతవార్త

మంథని వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్‌పైన సంఘం డైరెక్టర్లు గురువారం అవిశ్వాసం ప్రకటిస్తూ జిల్లా సహకార అధికారి శ్రీమాలకు నోటీసులు అందించారు. మల్లారం డైరెక్టర్ రావికంటి సతీష్ ఆధ్వర్యంలో 9 మంది డైరెక్టర్లు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌పై అవిశ్వాస నోటీసు అందించారు. ఇటీవలి కాలంలో మంథని సింగిల్‌విండో సొసైటీల్లో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, ముఖ్యంగా సుతిలి కుంభకోణంలో లక్షల్లో చేతులు మారాయని ఆరోపణలతో పలువురు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదులపైన ప్రస్తుతం విచారణ సైతం జరుగుతుంది. ఈ నేపథ్యంలో చైర్మన్‌పైన తమకు విశ్వాసం లేదంటూ 13మంది సభ్యుల్లో 9మంది డైరెక్టర్లు సంతకాలు చేసి అవిశ్వాస నోటీసులు ఇవ్వటం విశేషం. అవిశ్వాస నోటీసులు ఇచ్చిన డైరెక్టర్లలో రావికంటి సతీష్, సిరిమర్తి ఓదెలు. లెక్కల కిషన్‌రెడ్డి, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి, ఆకుల రాజబాబు, దేవళ్ల విజయ్‌కుమార్, బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, మాచిడి రాజుగౌడ్ ఉన్నారు. కాగా మరో ఇద్దరు డైరెక్టర్లు



అందుబాటులో లేకపోవటంతో వారు సంతకాలు చేయలేదని తెలుస్తుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌పైన తాము పెట్టిన అవిశ్వాస తీర్మాణ ప్రతిపాదనపైన సహకార సంఘం చట్టం 1964 ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్లు జిల్లా సహకార అధికారిని కోరారు.

# ప్రజాపాలన ద్వార ఆరుగ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## - ఎంపిపి కొండ శంకర్

మంథని రూరల్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన ద్వార అభయాస్తం కింద ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తుందని దీనిని మండల ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. గురువారం మండలంలోని నాగారం, దుబ్బపల్లి, అక్కెపల్లి, బట్టుపల్లి గ్రామాల్లో ఆయన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపిడివో రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు అందించి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన పట్ల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని దీని ద్వార అర్హులందరికి ఆరుగ్యారెంటీ పథకాలు అందుతాయన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాజయ్య, గోదావరిఖని ఏసిపి శ్రీనివాస్‌రావు, సిఐ సతీష్,




ఎవో శ్రీకాంత్, ఎంపివో ఆరిఫ్‌తో పాటు వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

మంథని - ప్రభాతవార్త

ఆమెరికాకు చెందిన గుడ్ గ్లోబల్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంధ సంస్థ తరుపున మంథని బాలికల కళాశాల విద్యార్థినిలకు గురువారం మంథని విద్యార్థియువత అధ్యక్షుడు కొండేల మారుతి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లారపు అర్చన ఈ స్వచ్ఛంద సంస్థలో ఛీఫ్ ఫైనాన్సు ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని ఎక్కొడో ఉండి వారు పుట్టిన ప్రాంతానికి సేవచేయటానికి ముందుకు రావటం అభినందనీయమన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కళాశాలలోని పేదవిద్యార్థులకు ఇలాంటి స్వచ్ఛంద సంస్థ స హాయ స హకారాలు అందించాలని ప్రిన్స్‌పాల్ సయ్యద్ సలీం కోరారు. ఈ కార్యక్రమంలో రామడుగు మారుతీరావు, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్‌రావు, శశాంక్, రావుల తిరుమల్, తిరుపతి, నగేష్, శ్రీదేవి, ఎల్‌ఆర్‌కె రెడ్డి, మాసన, కొమురయ్య,



దేవరాణి, రజిత సిబ్బంది రాజయ్య, శ్రీనివాస్,సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విశేష స్పందన

## మంథనిలో ఉదయం నుండి దరఖాస్తుల స్వీకరణ

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి మంథనిలో విశేష స్పందన లభించింది. గురువారం పట్టణంలోని చైతన్యపురి కాలనిలో బాలుర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మున్సిపల్ కమీషన్ గుట్టల మల్లికార్జునస్వామి ప్రారంభించారు. అదేవిధంగా పోచమ్మవాడలో ఏర్పాటు చేసి కేంద్రాన్ని సిడిపివో పద్మశ్రీ ప్రారంభించారు. ప్రజాపాలన దరఖాస్తులు ఇవ్వటానికి ప్రజలు కేటాయించిన వార్డుల వారు తరలివచ్చారు. వీరికి అధికారులు అన్ని రకాల వసతి కల్పించారు. వివిధ శాఖ అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తు దారులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కేంద్రాలను ఆర్డీవో హనుమ నాయక్



సందర్శించి ఏరా ్పట్లను పరిశీలించారు. కాగా దరఖాస్తు దారులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా మున్సిపల్ కమీషనర్ పకడ్బంది చర్యలు తీసుకున్నారు.

# మంథని వార్త

## కాంగ్రెస్ పార్టీ అవిర్బావ వేడుకలకు నాగ్‌పూరకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

మంథని - ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అవిర్బావ వేడుకలను గురువారం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుండగా మంథని నుండి కాం గ్రెస్ నాయకులు తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నాగ్‌పూర్‌కు కా ంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. నాగ్‌పూర్‌కు వెళ్లిన వారిలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, నాయకులు భండారి ప్రసాద్, పర్వవేన మోహన్, వర్ర శ్రీనివాస్, చంద్రు రాజమల్లు, వెల్పుల రాజు, కరుణ కృష్ణ తదితరులు ఉన్నారు.

# మంథనిపైన కప్పిన మంచు దుప్పటి

## ఉదయం వేళల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు



మంథని - ప్రభాతవార్త

జమ్ముకాశ్మీర్, కులుమనాలి, లంబసింగి, అరుకు లాంటి ప్రాంతాల్లో ఉండే విదంగా గురువారం తెల్లవారు జామున మంథని పట్టణంలో పైన మంచు దుప్పటి పరుచుకున్నట్లుగా పొగమంచు కమ్ముకుంది. తెల్లవారు జామున 5గంటల నుండి 7గంటల వరకు మంథని పట్టణం అంతా మంచుదుప్పటి క ప్పినట్లుగా మారిపోయింది.. ఎదురుగా వచ్చే వాహనం కూడ కనిపించనంతగా పొగమంచు వ్యాపించింది. ప్రధాన రహదారిపై నుండి వాహనాలు వెళ్లటానికి ఇబ్బందిగా మారాయి. కాగా చల్లటి మంచు దుప్పటి ఫోటోలను చాలా మంది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

# మినీ జాబ్ మేళాను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మినీ జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి చదువుతో జీవితంలో పైకి ఎదగాలని అన్నారు. అలాగే ఉద్యోగం అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని అన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్





**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన ప్రజా పాలనను అందించడం కోసం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్, గోదాం గడ్డ, ఆరేపల్లి, మల్కాపూర్ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమమును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్ తోటరాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ లక్ష్మి కిరణ్



**శంకరపట్నం, ప్రభాత వార్త:** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల రెవెన్యూ అధికారిని అనుపమ రావు, ఎంపిడివో శ్రీవాణి ఆధ్వర్యంలో కేశవపట్నం, మొలంగూర్ గ్రామాలలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ పాల్గొని ప్రజాపాలన కార్యక్రమ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నేటి నుండి 6వ తారీఖు వరకు గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించబడతాయని, గ్రామపంచాయతీ సిబ్బంది కౌంటర్లలో ఉచితంగా దరఖాస్తులను పంపిణీ చేస్తారని తెలిపారు. గురువారం సాయంత్రం వరకు లబ్ధిదారుల వద్ద స్వీకరించిన దరఖాస్తులు 1177 అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనుపమ రావు, ఎంపిడివో శ్రీవాణి, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల నమోదులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహకారాన్ని అందించాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి ఎ.దేవసేన





**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి ఏ.దేవసేన అన్నారు. గురువారం చొప్పదండి మండలంలోని ఆర్నకొండ, చాకుంట గ్రామాలతో పాటు కరీంనగర్ మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌లతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి ఏ.దేవసేన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు గ్రామాలు, పట్టణాల్లోని వార్డులలో ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందించడం జరుగుతుందని, అదేవిధంగా దరఖాస్తు ఫారాలను నమోదు చేయదంలో ఇబ్బందులను ఎదుర్కోనే వారి కొరకు కేంద్రాల వద్ద ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారాలను నమోదు చేయాలని సూచించారు. మిగిలిన వారికి దరఖాస్తు నమోదులో అవసరమైన సలహాలను, సూచనలను అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మొదటుపెట్టిన నాడు కేంద్రాల వద్ద దరఖాస్తు చేసుకోలేని వారి నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరించాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. ఆర్నకొండ గ్రామంలో సమ్మక్క తన భర్త మల్లయ్యకు దివ్యాంగుల ఫించన్ మంజూరు కొరకు దరఖాస్తును సమర్పించాడినికి రాగా ఆమె దరఖాస్తును స్వయంగా నోడల్ అధికారి దేవసేన పరిశీలించి నమోదు ప్రక్రియ పూర్తయిన తరువాత జిల్లా కలెక్టర్ ద్వారా సమ్మక్కకు రశీదును ఇప్పించారు. అనంతరం కేంద్రాలకు వచ్చి ప్రజలకు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించడంతో పాటు ప్రజాపాలన కార్యక్రమం గురించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌డిఓ శ్రీలత రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఎంపీడీఓ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐదేళ్లుగా నజరానకై నిరీక్షణ

మొదటి పేజి తరువాయి...



ఐదేళ్లుగా ప్రభుత్వం నజరాన నిధులు మంజూరు చేస్తుందనే గంపెడు ఆశతో ఉన్న సర్పంచ్‌లకు చివరకు నిరాశే మిగిలింది. ఏకంగా ప్రభుత్వాలు మారినప్పటికి, నజరాన మాత్రం పంచాయతీలకు ముట్టలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏకగ్రీవ నజరాన ఇప్పటి వరకు ప్రకటించకపోవడంతో గ్రామాల్లో ఎంతో కొంతైనా అభివృద్ధి పనులు చేద్దామనుకొన్న సర్పంచ్‌లకు, ఆందోళనే మిగిలింది. కోనరావుపేట మండలంలో ఆరు గ్రామ పంచాయతీలు గోవిందావుపేట తండా, ఆజ్మీరా తండా, వట్టిమల్ల గొల్లపల్లి, కమ్మరిపేట తండా, ఊరు తండా, భూక్యరెడ్డి తండాలను ఏకగ్రీవంగా ఎనుకున్నప్పటికి, రూ.10 లక్షల నజరాన రాక ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ నిధులు సరిపోక నిర్వహణ వ్యయంతో సర్పంచ్‌లు ఐదేళ్లుగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలోనైనా పంచాయతీలకు ప్రభుత్వం అందించే నజరాన విడుదల చేస్తారనే ఆశతో ఎదురుచూశారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో 6 గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవంగా పాలకవర్గాలను ప్రజలు ఎన్నుకున్నారు. ఈ పంచాయతీలకు రూ.60 లక్షలు నజరాన నిధులు మంజూరు చేయాల్సి ఉండగా, ఐదేళ్ల పూర్తి కావస్తున్న, ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. గతంలో ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.7 లక్షలు నజరాన ఇస్తామని చెప్పగా, గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా పాలకవర్గం ఏర్పడితే రూ,10లక్షలు అందజేస్తామని ప్రకటించడంతో ఆరు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం వైపు మొగ్గుచూపారు. ఇప్పటికైనా కొత్త పాలవకర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే నజరానలు విడుదల చేయాలని సర్పంచ్‌లు కొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వార్తకు స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది

# చేతికి అందనంత ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో చేతికి అందేంత ఎత్తులో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అనే శీర్షికన ప్రభాతవార్త దినపత్రికలో బుధవారం రోజున వచ్చిన వార్త కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది గురువారం రోజున తగిన మరామ్మత్తు పనులు చేసి చేతికి అందనంత ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ బిగించి ప్రమాదం జరగకుండా ఉండే విధమైన పనులు చేయడంతో గ్రామస్థులు ట్రాన్స్‌కో శాఖ అధికారులను, సిబ్బందిని అభినందిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలకు అందకుండా తగిన జాగ్రత్తలు తీసుకొన్న విద్యుత్ సిబ్బంది, విద్యుత్ వస్తువులకు, పరికరాలకు కూడా ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, నిర్లక్ష్యంగా ప్రమాదాలకు గురి కావద్దని విద్యుత్ వినియోగదారులను ఈ సందర్భంగా కోరుతున్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, వెల్కటూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## ప్రశాంత వాతావరణంలో అర్జీ పెట్టుకునేలా భద్రతా చర్యలు

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గల అన్ని గ్రామ పంచాయతీలలో కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి వివిధ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించేలా పకడ్బంధీగా భద్రతా చర్యలు చేపట్టామని అర్హులైన ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లాలో గల పలు ప్రజాపాలన సెంటర్స్ ను నేరుగా సందర్శించి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటస్వామి రూరల్,సిఐ ఆరిఫ్ అలీఖాన్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 4వ వార్డు చిలుకవాడలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలతో మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు,ప్రజా పాలనలో అధికారులకు దరఖాస్తులు అందజేశారు.

## మల్లుపల్లిలో కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామంలో గురువారం ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ 139వ ఆవిర్భావదినోత్సవం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతీ కుటుంబానికి చేరవేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ రాజు, సీనియర్ నాయకులు మరాఠీ భూదయ్య, వార్డు సభ్యులు వెంకటేష్, గడ్డి స్వామి, జంగంపల్లి గణేష్, రావర్తి దుర్గయ్య, కొమ్ము నవీన్, బురవేణి రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రాముడి అక్షింతల శోభయాత్ర

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభయాత్ర గురువారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఘనంగా జరిగింది. మండల కేంద్రంలోని రామాలయం నుండి అక్షింతలను గ్రామం వరకు శోభయాత్ర ద్వారా తీసుకెళ్లారు. శ్రీరాముల చిత్రపటానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో శోభయాత్రలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. 500 సంవత్సరాల అయోధ్య శ్రీరాముని అక్షింతల దర్శనం మహాభాగ్యమని పలువురు భక్తులు హర్షం వ్యక్తంచేశారు. శోభయాత్రలో జై శ్రీరాం భక్తబృందానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నాల్గు గ్రామాలలో ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తుల కార్యక్రమం గురువారం గంభీరావుపేట మండలంలోని నాల్గు గ్రామాలలో నిర్వహించారు. మండల పరిధిలోని గజసింగవరం, రాజేశ్వర్‌రావునగర్, సముద్రలింగాపురం, మల్లుపల్లి గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్థులు దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, గ్రామ సర్పంచ్‌లు సుతారి బాలరాజు, పిట్ల పావని, మోతే రాజిరెడి, గడ్డి ఎల్లవ్వలతో పాటు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు. మొదటి రోజు నాల్గు గ్రామాలలో దాదాపు 1200పై బడి దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం

## పేదవారి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త



పేదవారి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పోరుమల్ల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కొరుకునే ప్రజా ప్రభుత్వాని ఎన్నుకున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చి మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన రోజు అభయహస్తం ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 40గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షలు వైద్య సహాయం అమలు చేసిందన్నారు. డిసెంబర్ 28నుండి జనవరి 6వరకు ప్రతి గ్రామ పంచాయితీ, ముని స్పాలిటీల్లోని అన్ని వార్డుల్లో సభ నిర్వహించి ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన సభ ముగిసిన తర్వాత కూడా ప్రజలు పంచాయితీ కార్యాలయాల్లో జనవరి 6వరకు దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సామూహిక గురు చరిత్ర పారాయణం

కోరుట్ల, ప్రభాతవార్త

దత్త జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీసాయిరామ దేవాలయంలో ఈ నెల 21 నుండి 28వరకు సామూహిక గురుచరిత్ర పారాయణ మహాయజ్ఞం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం కాగడ హారతి, స్వామివారికి పంచామృతాభిషేకాలు, మధ్యాహ్న కాల పూజలు, విశేష హారతి, పూర్ణాహుతి, మండల ఉద్వాసన, గురుచరిత్ర పారాయణం చేసి వారికి పారాయణ పుస్తకాల వితరణ చేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాతృమూర్తి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం పట్టణ పుర వీధుల్లో శ్రీసాయిబాబా రథోత్సవం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ. అనూపలతో పాటూ ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో 139వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం మొదలుకొని దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతీ కుటుంబానికి చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రతీ ఒక్కరు ఆరు గ్యారంటీలకు ఆయా గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, యూత్, మైనార్టీ, కిసాన్ సెల్ మండల శాఖ అధ్యక్షులు గుర్రం రాజుగౌడ్, పంతం సురేష్, గంగి స్వామి, తాజొద్దిన్, దమ్ము శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య, ఎడబోయిన ప్రభాకర్, గోవగాని లక్ష్మినారాయణగౌడ్, యెల్లే బాలకృష్ణ, జంగం రాజు, లచ్చయ్య, అక్బర్‌హుస్సేన్, మేడ భాస్కర్, గణేష్‌గౌడ్, బలరాంరెడ్డి, మోహన్‌నాయక్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబాన్నిపరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 38వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పోతునుక మహేష్,పెద్దమ్మ సంగోజి రాజవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట జగిత్యాల వైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు భరత్,గట్ల వంశీ,కావేటి నవీన్,చేని తిరుపతి,సంపత్,తదితరులు ఉన్నారు.

## నంబి వేణుగోపాల కౌశిక వారిని కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యేగా రెండవ సారి గెలిచిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వేణుగోపాలస్వామికి ఆలయ అర్చకులు శ్రీనంబి వేణుగోపాల కౌశిక వారిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవగా తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

## జెడ్పి జిపిఎఫ్ మొత్తాలను వ్యక్తిగత అకౌంట్లకు జమ చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జిల్లాలో ఉద్యోగ ఉపాధ్యాయులు జెడ్పి జిపిఎఫ్ మొత్తాలను ఉపసంహరించుకునే సమయంలో అట్టి మొత్తాలను డిడిఒల అకౌంట్లకు కాకుండా వ్యక్తిగత అకౌంట్లకు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాద్‌రావులు కోరారు.ఈ మేరకు గురువారం జగిత్యాల జిల్లా పరిషత్ సీఈవో,జిల్లా ట్రెజరీ అధికారికి తపస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.ఈ మేరకు ఈ విషయంపై పూర్తిస్థాయిలో వివిధ జిల్లాల్లో ఈ మేరకు అమలు జరుగుతోందని వివరించి తగు చర్యలు తీసుకోవాలని కోరగా వారు అనుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు.ఈ కార్యక్రమంలో డి.ప్రకాష్,జిల్లా మార్కెటింగ్ అధికారి,యం.మునీంధర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరీంనగర్.పి.రమణ కార్యదర్శి,టి.రాజశేఖర్ కార్యదర్శి,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి అనారోగ్యం దిగులుతో కూతురు ఆత్మహత్య

చిగురుమామిడి, ప్రభాతవార్త

తన తండ్రి అనారోగ్యంతో మానసికంగా దిగులు చెందిన కూతురు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించిన సంఘటన గురువారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకల ఆర్తిక (17) అనే బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని మరణించిందని, తన తండ్రి అనారోగ్యానికి గురుకావడమే తన కూతురి ఆత్మహత్యకు కారణమని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో మృతురాలి తల్లి మేకల సునీత పేర్కొన్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.